నేటి కందం- నేటికి అందం

సరియగు-శాస్త్రీయంబగు-
పరిశోధనతో తెలియ వచ్చిన-ఘన-వా
నర నర సంబంధములను
పరులకు తెలుపంగవలయు పచ్చి నిజముగన్!!

(నవంబర్ 24 అంతర్జాతీయ
పరిణామ క్రమ దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

గోడ దూకినోళ్లకికా
గొప్పనైన ఊరట
స్పీకర్ దే నిర్ణయమని
చెప్పే కోర్టు బాసట
చట్టాల్లో లొసుగులే
సంరక్షణ వారికి
సంస్కరిస్తే కదా వచ్చు
సక్రమంగా దారికి

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్: 9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 24-11-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:85 పేజీలు:6 వెల: రూ.1/-

మహబూబ్‌నగర్ రైతు బహిరంగ సభపై సీఎం రేవంత్ సమీక్ష !

హైదరాబాద్, నవంబర్ 23:ప్రజా ప్రభుత్వ ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30 మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతుల కార్యక్రమాన్ని బహిరంగ సభలా కాకుండా వారికి అవగాహన కల్పించే రైతు సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆధునిక సాగు పద్ధతులు, మెళకువలపై రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంగా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.

వ్యవసాయ శాఖ, ఈ నెల 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సు వంటి అంశాలపై ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎంగారు మాట్లాడుతూ.. ఈ సదస్సులో రాష్ట్రంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆధునిక పరికరాల వినియోగం, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్ల వాడకం వంటి సాంకేతిక పరికరాలన్నింటినీ సదస్సు నిర్వహించే చోట ప్రయోగాత్మకంగా ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని అన్నారు.

విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడే విధంగా ఇటీవలి కాలంలో వివిధ కంపెనీల వినూత్న ఉత్పాదనలన్నీ స్టాళ్లలో ఉంచేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

రైతుల్లో అవగాహన పెంచడానికి వీలుగా సదస్సును ఒకరోజు కాకుండా 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించేలా స్టాళ్లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలని? తద్వారా రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు ఉపయోగపడాలని సీఎం సూచించారు.

సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అక్కడ ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం : సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 23:కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే పారిశ్రామిక కారిడార్ ప్రధాన లక్ష్యమన్నారు. పారిశ్రామిక కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంచుతామన్నారు.కాగా, కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనపై సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ(యు), ఆర్ఎస్‌పి, సిపిఐ (ఎంఎల్-లిబరేషన్) తదితర పార్టీల నాయకుల బృందం సీఎం రేవంత్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ? కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలను వివరించారు. కొడంగల్ లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని గుర్తు చేశారు. తన సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయడం తప్ప ఎవరికీ నష్టం కలిగించడం లేదన్నారు.

కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని, నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమన్నారు. భూసేకరణ విషయంలో పరిహారం పెంచే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

సిపిఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి తదితర నాయకులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.

ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై నివేదిక ఇవ్వాలి.. దామోదర రాజనర్సింహ

-ఆస్పత్రుల తనిఖీల కోసం పది బృందాలు
-మంత్రి దామోదర ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 23:తెలంగాణలో ఆసుపత్రుల్లో తనిఖీల కోసం పది బృందాలను ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. శనివారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని ఓ దవాఖానలో ఫైర్ యాక్సిడెంట్ జరిగి పిల్లలు చనిపోయిన ఘటనపైగ్రాన్నింతి వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ దవాఖాన్లలో ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేసి, నివేదిక తయారు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని, ఈ బృందాలు తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్ద హాస్పిటళ్లలో తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫైర్ సేఫ్టీ మెజర్స్ పై మంత్రి దామోదర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో టెలీ

చిన్న కాళేశ్వరానికి రూ.571 కోట్లు కేటాయింపు

హైదరాబాద్, నవంబర్ 23:మంథని శాసనసభ నియోగవర్గం పరిధిలోని 63 గ్రామాలను సస్యశ్యామలం చేయగల చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2007లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటిదాకా 75శాతం పూర్తయ్యాయి.

ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎత్తపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చింది. శనివారం నాడు ఎర్రమంజిల్ జలసౌధలో నీటి పారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సమక్షంలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిగింది.

చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకం పనులకు రూ.571.57 కోట్ల పరిపాలన అనుమతి లభించినట్టు సమీక్ష అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మొత్తం 45 వేల ఎకరాలకు సాగునీరు, అర టీఎంసీ నీటిని మంచి నీటి సరఫరా కోసం వినియోగించనున్నట్టు ఆయన తెలిపారు.

గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీటిని తరలించి కన్నెపల్లి వద్ద ఒకటో పంప్ హౌజ్ ద్వారా 4.2 టిఎంసీల నీరు దిగువన రెండో పంప్ హౌజ్ కు నీరు సరఫరా అవుతుంది. మొదటి పంపు హౌజ్ సెకనుకు 600 క్యూబిక్ ఫీట్ల నీటిని ఎత్తిపోస్తుంది. అక్కడి నుంచి మందిరం చెరువు, ఎర్ర చెరువుకు నీటి సరఫరా జరుగుంది.

మిగిలిన నీరు రెండో పంపు హౌజ్ కు చేరుతుంది. కాటారంలో ఏర్పాటు చేసే రెండో పంపు హౌజ్ ద్వారా గారెపల్లి, పోలారం, తాండ్ర, యెల్లాపూర్, కొత్తపల్లి, రుద్రారం, ధన్వాడ, ఆదివారం పేట, గుమ్మలపల్లి, వీరాపూర్, గూడూర్ చెరువులకు గోదావరి జలాలు చేరతాయి.

ఈ పథకంలో భాగంగా ఎర్ర చెరువు సామర్థ్యాన్ని పెంచుతారు. వరదకు తెగిపోయిన రుద్రారం చెర్వు గండిని పూడ్చి బలోపేతం చేసే పనులు కూడా పూర్తి కావచ్చాయి. రానున్న రెండేళ్లలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి చెరువుల ద్వారా సాగునీరు అందించాలని నీటి పారుదల శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో శ్రీరాంసాగర్ జలాలతో 28,800 ఎకరాలకు సాగునీరు అందుతోంది. డి-83 డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా గుండారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు చేరుకుంటాయి. అక్కడి నుంచి 24 మైనర్ కాల్వల ద్వారా మొత్తం 28.800 ఎకరాలకు సాగునీరు అందేది.

సెంట్రల్ బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 11 మంది మృతి

న్యూ డిల్లీ నవంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సెంట్రల్ బీరుట్ పై శనివారం ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 11 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. కాల్పుల విరమణ కోసం దౌత్యవేత్తలు ప్రయత్నిస్తున్న సమయంలో ఈ దాడి జరగడం ఆందోళన కలిగిస్తోంది. వారం రోజుల వ్యవధిలో లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇది నాలుగోదాడి లెబనాన్ సివిల్ డిఫెన్స్ ప్రకటించింది.

యూపీ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు.. అఖిలేష్ యాదవ్‌కు షాక్

లక్నో, నవంబర్ 23: ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్‌కు షాక్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. (జఖంబబవఎఎశ్రీఎ ఃఎజూనీశ్రీశ్రీబ ఖీవబబీశ్రీబి) మొత్తం 9 స్థానాలకు జరిగిన పోలింగ్‌లో ఏడు సీట్లలో గెలిచింది. కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, ఫుల్పూర్, కతేహరి, మజ్జవాన్ స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ మిత్రపక్షమైన రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డీ) మీరాపూర్‌ను సొంతం చేసుకున్నది. 2022లో గెలిచిన మూడు సీట్లను నిలుపుకోవడంతోపాటు కుందర్కి, కతేహరి స్థానాలను బీజేపీ దక్కించుకుంది. అలాగే మిత్రపక్షమైన నిషాద్ పార్టీ నుంచి ఆరవ స్థానాన్ని కూడా కైవసం చేసుకున్నది.

మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఈ ఉప ఎన్నికల్లో అంతగా రాణించలేకపోయింది. ఎస్పీ కంచుకోట కర్హాల్‌తోపాటు సిషామౌలో మాత్రమే ఆ పార్టీ విజయం సాధించింది. అయితే అధికారంలో ఉన్న బీజేపీ, పోలీసుల సహాయంతో ఎన్నికల్లో చీటింగ్‌కు పాల్పడినట్లు ఎస్పీ నేతలు ఆరోపించారు.

రిటైర్డ్ కార్మికులకు రూ.18.27 కోట్ల దీపావళి బోనస్..

హైదరాబాద్, నవంబర్ 23:సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ స్కీమ్ (దీపావళి బోనస్) డబ్బులను విడుదల చేస్తున్నట్లు సింగరేణి సిఎండి ఎన్ బలరాం (శనివారం) తెలిపారు. ఈ నెల 27న వారి ఖాతాల్లో బోనస్ మొత్తాన్ని జమ చేస్తామని పేర్కొన్నారు.

దీపావళి బోనస్ కింద 2,754 మంది రిటైర్డ్ కార్మికులకు ఒక్కొక్కరికి గరిష్టంగా రూ.93,750 చొప్పున మొత్తం రూ.18 కోట్ల 27 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు ఈ నెల 27న బోనస్ డబ్బును వారి ఖాతాల్లో జమ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

టిటిడికి 2.02 కోట్ల భారీ విరాళం !

తిరుపతి, నవంబర్ 23:చెన్నైకి చెందిన వెంకన్న భక్తుడు వర్ధమాన్ జైన్ శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) స్వచ్ఛంద కార్యక్రమాల నిర్వహణకు భారీ విరాళాన్ని అందించారు. టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1.01 కోట్లు, ప్రాణదాన ట్రస్టుకు రూ.1.01 కోట్లు విరాళంగా అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలో వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీశ తీర్థ స్వామీజీ సమక్షంలో అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళాల డీడీలను వర్ధమాన్ జైన్ అందజేశారు.

అటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు- ఏడుగురు దుర్మరణం

హైదరాబాద్, నవంబర్ 23:అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసుపల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో.. ఏడుగురు ప్రాణాలు కోల్పోగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది.

ఘటనాస్థలిలోనే ఇద్దరు మృతి చెందగా.. ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మరో ఇద్దరు, చికిత్స పొందుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు.. ఆటోలో గార్లదిన్నె పని కోసం వచ్చారు. తిరిగి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది.

రాంజమనమ్మ (48), బాల తాతయ్య (55) అక్కడిక్కడే మృతి చెందగా.. ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో డి. నాగమ్మ, పెద నాగన్న ప్రాణాలు కోల్పోయారు. చికిత్స పొందుతూ.. కొండమ్మ, జయరాముడు, చిననాగన్నలు మరణించారు. మిగతా క్షతగాత్రులకు అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.సంఘటన స్థలిని జిల్లా ఎస్పీ జగదీశ్, డీఎస్పీ వెంకటేశ్వరులు పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

చంద్రబాబు తీవ్రదిగ్భ్రాంతి

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్రగ్రాన్నింతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మహారాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, నవంబర్ 23:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. మహాయుతి కూటమికి ఆయన అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్ని విజయ తీరాలను చేరాలని ఆయన ఆకాంక్ష వెలిబుచ్చారు.

ఇది అభివృద్ధి విజయమని, సుపరిపాలన సాధించిన గెలుపని, సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతామని ప్రధాని మోదీ అన్నారు. మాకు ఇంతటి చారిత్రక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని ఆయన చెప్పారు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడుతామని బీజేపీ హామీ ఇస్తోందని పేర్కొన్నారు.

ఈ మేరకు ప్రధాని మోదీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. కాగా మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి 220కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కేవలం 50 స్థానాలకు పరిమితమైంది. ఇతరులు ఐదు స్థానాల్లో గెలిచారు.

త్వరలో రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు.. మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్, నవంబర్ 23: ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ వేణులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి రైతుల జిల్లా అని, ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయన్నారు. ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడనే వివరాలతో గ్రామాల్లో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాలతో లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలన్నారు.

రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యేవిధంగా చూడాలని, రైతులకు ఎక్కడా కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80 శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

డిసెంబర్ 8 నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

హైదరాబాద్, నవంబర్ 23: తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈ నియామక ర్యాలీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఈ ర్యాలీలు జరగనున్నాయి.

ఈ నియామకాల్లో భాగంగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్,అగ్నివీర్ క్లర్క్/ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ కేటగిరీల్లో భర్తీలు చేయనున్నారు. తెలంగా, ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరి(కరైకల్-యానాం) మహిళా మిలటరీ పోలీస్ అభ్యర్థులు.. 2024 ఫిబ్రవరి 12వ తేదీ నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం అవసరమైన అన్ని డాక్యుమెంట్లను తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు.

ఈ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగుతుందని అధికారులు తెలిపారు. నియామక ర్యాలీలో ఉత్తీర్ణత సాధించడానికి సాయం చేస్తామని ఎవరైనా చెబితే నమ్మవద్దని సూచించారు. మోసపూరిత ట్వీట్లు, మెసేజ్‌లు, ఫోన్‌కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే.. రిక్రూట్‌మెంట్ కార్యాలయానికి చెందిన ఫోన్ నంబర్లు 040-27740059, 27740205 సంప్రదించాలని సూచించారు.

ఆహ్వానం

తెలంగాణ రచయితల వేదిక - కరీంనగర్

అజరామర అక్షరం

కవిసింహం దాశరథి రచన
"అగ్నిధార"
పరిచయం - పరామర్శ కార్యక్రమం

తేది : 24-11-2024 ఆదివారం ఉదయం 10 గంటలకు
వేదిక : ఫిలింభవన్, కరీంనగర్.

సభాధ్యక్షులు :
సి.వి. కుమార్
ప్రధాన వక్త :
దర్భశయనం శ్రీనివాసాచార్య
ప్రధానవక్త పరిచయం :
దామరకుంట శంకరయ్య
సమన్వయం :
రామానుజం సుజాత & జనగాని యుగంధర్

గుండు రమణయ్య
ప్రచార కార్యదర్శి, తెరవే కరీంనగర్.
8309126061 & 9519742809

యువ సైనిక దళ నినాదం - ఐక్యత, క్రమశిక్షణ

(24 నవంబర్ "ఎన్‌సిసి దినోత్సవం" సందర్భంగా)

హెచ్. ఎన్. కుంజ్రూ కమిటీ సిపార్సుల ఆధారంగా 15 జూలై 1948న పార్లమెంట్‌లో 31వ చట్టం ద్వారా 38,500 యువ కెడెట్లతో ప్రారంభమైన నేషనల్ కెడెట్ కోర్ప్స్(ఎన్‌సిసి) లేదా జాతీయ యువసైనిక దళం గత 75 ఏండ్లుగా నేడు 20 లక్షల మంది యువతకు ఎన్‌సిసి శిక్షణనిస్తూ దేశ యువతను సుశిక్షితులను చేయడంలో ఘన విజయాలు నమోదు చేసుకుంటూ నేడు 24 నవంబర్ 2024న (నవంబర్ నాలుగవ ఆదివారం రోజున) 76వ "ఎన్‌సిసి దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నది. ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన యువభారతంలో నేటి యువతకు అవసరమైన క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, నిస్వార్థ సేవానిరతి, దేహదారుఢ్యం, సార్క్ క్రీడల స్ఫూర్తి పెంపొందించడం, యువతను త్రివిధ దళాల పట్ల ఆకర్షించడం, మానసిక వికాసం, బాధ్యతగల పౌరుల నిర్మాణం లాంటి ఉత్తమ గుణాలు అలవడే విధంగా నిర్దిష్టమైన కార్యాచరణ అమలు చేస్తూ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద యూనిఫామ్ ధరించే యువశక్తిగా ఎన్‌సిసి అందరి మన్ననలు పొందడం హర్షదాయకం. "ఏకత - క్రమశిక్షణ" లేదా "యునిటీ అండ్ డిసిప్లైన్" అనే నినాదంలో ముందుకు సాగుతున్న ఎన్‌సిసిలో ఆర్మీ, నావీ, ఏయిర్ ఫోర్స్ అనే త్రివిధ యువదళాలు ఉన్నాయి.

ఎన్‌సిసి మహోన్నత లక్ష్యాలు:

ప్రతి ఏట నవంబర్ మాసం నాలుగవ ఆదివారం రోజున, అనగా 24 నవంబర్ 2024న దేశవ్యాప్తంగా 76వ జాతీయ యువ సైనిక దళం దినోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఎన్‌సిసి శిక్షణ, పాఠ్యాంశాల్లో త్రివిధ దళాల పరిచయం, దేశ మిలటరీ చరిత్ర, యుద్ధ నైపుణ్యాలు, దేశ సమగ్రత, ఆయుధాల శిక్షణ, సాయుధ కవాతులు, జాతీయ సమైక్యత ప్రాధాన్యం, మత సామరస్యం, లౌకిక వాదం, పర్యావరణ పరిరక్షణ, ప్రథమ చికిత్స, యుద్ధనీతి లాంటి అనేక అంశాల్లో బోధనతో పాటు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ పొందిన యువతకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఏ, బి, సి అనే పత్రాలను అందజేస్తారు. ఈ సర్టిఫికెట్లు పొందిన యువతకు పలు ప్రభుత్వరంగ సంస్థలు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శిక్షణలు కల్పిస్తారు.

ఎన్‌సిసి విస్తరణ:

ఢిల్లీ ప్రధాన కేంద్రంగా సేవలందిస్తున్న ఎన్‌సిసిలో దేశవ్యాప్తంగా 17 డైరెక్టరేట్లు, 96 ఎన్‌సిసి గ్రూపులు, 684 ఆర్మీ యూనిట్లు, 69 నావల్ యూనిట్లు, 61 ఎయిర్‌ఫోర్స్ యూనిట్ల ద్వారా పాఠశాల (8,9,10 తరగతులు), కళాశాల(11, 12, డిగ్రీ, పిజీ)లకు చెందిన ఎంపిక చేసిన విద్యార్థినీవిద్యార్థులకు శిక్షణ సేవలను అందుతున్నాయి. ఆర్మీ యువతకు ఖాకీ, నావల్ కెడెట్లకు తెలుపు, ఏయిర్‌ఫోర్స్ కెడెట్లకు స్కై బ్లూ రంగు యూనిఫామ్ డ్రస్సులు ఉంటాయి. శిక్షణలో భాగంగా విద్యాలయాల్లో తరగతులు/కవాతులు, శిబిరాల ద్వారా ఆయుధ శిక్షణలు, యూత్ ఎక్సఛేంజ్ పథకాలు లాంటి పలు అంశాలు అమలు పరుస్తారు. నేడు కేంద్ర ప్రభుత్వం చొరవతో గతంలో 14 లక్షల కెడెట్ల నుంచి ప్రస్తుతం 20 లక్షల కెడెట్లకు శిక్షణలు ఇస్తూ, రానున్న రోజుల్లో 30 లక్షల వరకు పెంచడానికి దశాబ్దకాల ప్రణాళికలు అమలు పరుస్తున్నారు.

ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్‌సిసి:

నేడు తెలంగాణ/ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ఎన్‌సిసి సేవలు హైదరాబాదు కేంద్రంగా ఎన్‌సిసి డైరెక్టరేట్ నాయకత్వంలో ప్రతి ఏట 1.4 లక్షల మంది కెడెట్లు శిక్షణ పొందుతున్నారు. తెలంగాణలో 4 ఎన్‌సిసి గ్రూపులు, ఆంధ్రలో 5 గ్రూపులతో 67 ఎన్‌సిసి బెటాలియన్లు శిక్షణలో నిమగ్నం అయ్యాయి. ప్రతి విద్యార్థికి ఎన్‌సిసి శిక్షణను విధిగా నేర్పించాలనే వాదం ఎంతో కాలంగా వినిపిస్తున్నది. దీనిని వాలంటరీ సంస్థగా కాకుండా కంపల్సరీ శిక్షణగా నేటి యువతకు దేశభక్తిని నూరి పోయాల్సి ఉందనే వాదనలు సర్వత్ర వినిపిస్తున్నాయి. కొన్ని దేశా?? విద్యా విధానంలోనే ఇలాంటి శిక్షణలను సెలబస్‌గా అమలు చేయడం, డిగ్రీ తర్వాత కొంత కాలం పాటు తప్పనిసరిగా సైన్యంలో పని తేయడం అమలు జరుగుతున్న విషయాలను మరువరాదు.

ఒక అమాయక యువకుడు లేదా యువతిని బాధ్యతగల ఆకర్షణీయ వ్యక్తిత్వం కలిగిన పౌరుడిగా తీర్చి దిద్దడంలో ఎన్‌సిసి చేస్తున్న కృషిని ప్రస్తుతిద్దాం, మన పిల్లలకు ఎన్‌సిసి శిక్షణను తప్పనిసరి చేద్దాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

భారతీయ పనోరామా భారతదేశం మరియు భారతీయ సినిమా అనే వైవిధ్యాన్ని వ్యక్తపరుస్తుంది: ప్రియా కృష్ణస్వామి

న్యూఢిల్లీ, నవంబర్ 23:384 చిత్రాల నుండి 20 భారతీయ చిత్రాలను ఎంచుకోవడం చాలా కష్టమైన పని మరియు IFFI కోసం చిత్రాలను ఎంపిక చేయకపోవడాన్ని తప్పనిసరిగా చిత్రాల నాణ్యతపై ప్రకటనగా పరిగణించాల్సిన అవసరం లేదని IFFI 2024లో ఇండియన్ పనోరోమా యొక్క ఫీచర్ ఫిల్మ్‌ల విభాగానికి జ్యూరీ సభ్యులు తెలిపారు. ఈరోజు 55వ IFFI 2024 సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ఇండియన్ పనోరమ కోసం ఎంపిక ప్రక్రియపై తన దృక్కోణాలను పంచుకుంటూ, ప్రముఖ చిత్రనిర్మాత హిమాన్సు శేఖర్ ఖతువా, జ్యూరీ సభ్యులందరూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దేశంలోని అన్ని ప్రాంతాలకు అందేలా చూడాలని కోరుకుంటున్నందున ఇది చాలా కష్టమైన పని అని వివరించారు. అర్హులైన ప్రాతినిధ్యం పొందండి. విభాగంలో ఉత్తమ ఇరవై ఐదు చిత్రాలను నిర్ణయించడానికి 13 జ్యూరీల ప్యానెల్ నలభై రెండు రోజుల పాటు చర్చించింది.

గోవా ఫేవరెట్ షూటింగ్ లొకేషన్‌గా మారిందని, గోవాలో షూటింగ్ చేస్తున్నప్పుడు చిత్రనిర్మాతలకు అవసరమైన అన్ని సహాయం అందుతుందని ఖతువా అన్నారు.

ఈ సందర్భంగా జ్యూరీ సభ్యుడు మనోజ్ జోషి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వస్తున్న ప్రతిభకు, సినిమాలకు, సృజనాత్మకతకు న్యాయం చేసేందుకు జ్యూరీ కృషి చేస్తుందన్నారు. "మేము ప్రపంచంలోని ప్రధాన కథకులు. కథలు చెప్పడం మన రక్తంలోనే ఉంది. మరియు ప్రపంచంలో అత్యుత్తమ కంటెంట్‌ను అందించే దేశం మనమే" అని శ్రీ జోషి జోడించారు.

జ్యూరీ సభ్యుడు రత్నోత్తమ సేన్‌గుప్తా మాట్లాడుతూ, IFFI 2024లో భారతీయ పనోరమా చిత్రాలు భారతదేశం అనే వైవిధ్యాన్ని మరియు భారతీయ సినిమా అనే వైవిధ్యాన్ని వ్యక్తపరుస్తాయి. ఈ పండుగ కేవలం 10 రోజులు మాత్రమే నడుస్తున్నప్పటికీ, అనేక రకాల చిత్రాలను ప్రదర్శించే అనేక విభాగాలను కలిగి ఉందని ఆమె నొక్కి చెప్పారు.

జ్యూరీ మెంబర్ అషు త్రిఖా మాట్లాడుతూ సినిమా అనేది ఒక మతమని, ఎంపిక చాలా నిశితంగా, మతపరంగా జరిగిందని అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, స్పెషల్ ఎఫెక్ట్స్ మరియు డిజిటల్ టెక్నాలజీ వినియోగం మరియు అటువంటి అన్ని విభాగాలలో భారతీయ సినిమా కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది మరియు ప్రపంచ ప్రమాణాలతో సమానంగా ఉంది.

జ్యూరీ సభ్యురాలు ప్రియా కృష్ణస్వామి ఈ రోజు భారతీయ సినిమాలో ఉన్న నేపథ్య అంతర్ప్రవాహాలను ప్రశంసించారు. ఆమె మాట్లాడుతూ, "కొత్త చిత్రనిర్మాతలు కళారూపం మరియు వారు తెరపైకి తెచ్చే కొత్త సినిమా భాషతో ఎలా ప్రయోగాలు చేస్తారో చూడటం చాలా సంతోషాన్నిచ్చింది. చలనచిత్రాల యొక్క ఖచ్చితమైన ఎంపిక ద్వారా, జ్యూరీ సభ్యుల ప్రయత్నం చలనచిత్ర నిర్మాణంలో రాబోయే పోకడలను ప్రదర్శించడానికి మరియు భారతీయ సినిమా యొక్క వైవిధ్యాన్ని ప్రపంచానికి హైలైట్ చేయడానికి ప్రయత్నించింది.

సుస్మితా ముఖర్జీ, ఓయినమ్ గౌతమ్, గా.ఓ. విలేకరుల సమావేశానికి హాజరైన ఇతర జ్యూరీ సభ్యులు పాటిల్, నీలభ్ కౌల్, సుశాంత్ మిశ్రా, అరుణ్ కుమార్ బోస్ మరియు సమిర్ హంచటే ఉన్నారు. ఈ సదస్సుకు రజిత్ చంద్రన్ మోడరేట్ చేశారు.

ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ కోసం ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ సౌత్-సౌత్ కోఆపరేషన్ సెషన్‌లో హైలైట్

న్యూఢిల్లీ, నవంబర్ 23:ఫిషరీస్, పశుసంవర్ధక ఉ పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఫిషరీస్ శాఖ ప్రపంచ మత్స్య దినోత్సవం 2024ని భారతదేశం యొక్క నీలి పరివర్తన: చిన్న-స్థాయి మరియు స్థిరమైన మత్స్య సంపదను బలోపేతం చేయడం అనే థీమ్‌తో ఈ రోజు న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో జరుపుకుంది. ఈ కార్యక్రమానికి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్, కేంద్ర మంత్రి, మత్స్య, పశుసంవర్ధక ఉ పాడి పరిశ్రమ మరియు పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర మంత్రి శ్రీ జార్జ్ కురియన్, ఓనీఈంఊఉఆ మరియు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ప్రొ.. సింగ్ బఘేల్, రాష్ట్ర మంత్రి, మరియు పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖతో పాటు పలువురు ఇతర ప్రముఖులు.

5వ మెరైన్ ఫిషరీస్ సెన్సస్, నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఆన్ షార్క్స్, (చట్టవిరుద్ధమైన, నివేదించబడని మరియు క్రమబద్ధీకరించబడని) ఫిషింగ్‌పై ప్రాంతీయ కార్యాచరణ ప్రణాళికకు భారతదేశం యొక్క ఆమోదం, అంతర్జాతీయ సముద్ర సంస్థ-ఆహారం మరియు వ్యవసాయ సంస్థ వంటి ల్యాండ్‌మార్క్ కార్యక్రమాలు మరియు ప్రాజెక్ట్‌లు ఈ సందర్భంగా గ్లోలిట్టర్ పార్టనర్‌షిప్ ప్రాజెక్ట్ తదితరాలను ప్రారంభించారు.

ఈవెంట్‌లో ముఖ్యమైన ఇతివృత్తాలపై రెండు సాంకేతిక సెషన్‌లు ఉన్నాయి. మొదటిది, "దక్షిణ-దక్షిణ మరియు త్రిభుజాకార సహకారం: సస్టైనబుల్ ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ ద్వారా ఆహార భద్రత మరియు భద్రత," ఇది చిన్న తరహా వ్యవసాయం, మెరుగైన జీవనోపాధి మరియు ఆహార భద్రతతో సహా మత్స్యరంగంలో స్థిరమైన అభివృద్ధికి ద్వైపాక్షిక సహకారం మరియు వ్యూహాలను అన్వేషించింది. రెండవ సెషన్, "వాతావరణ మార్పు: మత్స్య పరిశ్రమలో సవాళ్లు మరియు వే ఫార్వర్డ్," వాతావరణ ప్రభావాలు, స్థితిస్థాపకత-నిర్మాణం మరియు ఉపశమన వ్యూహాలను ప్రస్తావించారు.

మొదటి టెక్నికల్ సెషన్‌లో ద్వైపాక్షిక సహకారం మరియు చేపల పెంపకంలో స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన ఐదు కీలక అంశాలపై దృష్టి సారించారు, చిన్న తరహా వ్యవసాయం, ప్రత్యామ్నాయ జీవనోపాధి మరియు ఆహార భద్రత వంటి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. విస్తారమైన పరిశ్రమ అనుభవం ఉన్న నిపుణులైన వక్తలు తమ అంతర్దృష్టులను పంచుకున్నారు, విధాన రూపకల్పనకు మార్గనిర్దేశం చేసేందుకు విలువైన దృక్కోణాలను అందించారు, పరిశోధన మరియు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లారు మరియు స్థిరమైన వృద్ధి కోసం మత్స్య మరియు ఆక్వాకల్చర్ రంగంలో వినూత్న పరిష్కారాలను ప్రేరేపించారు. FAO రోమ్‌లోని అసిస్టెంట్ డైరెక్టర్-జనరల్ డాక్టర్ మాన్యుయెల్ బారంజ్, "దక్షిణ-దక్షిణ మరియు త్రిభుజాకార సహకారం (ఖూఆ) ద్వారా ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్‌లో భారతదేశం మరియుFAO మధ్య భాగస్వామ్యాలు" అనే అంశంపై ఒక తెలివైన ప్రదర్శనను అందించారు.

ప్రపంచ ఆకలి సంక్షోభం మరియు ఈయూ యొక్క FAO అ వ్యూహం సెషన్‌లో హైలైట్ చేయబడ్డాయి. FAO యొక్క బ్లూ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రోగ్రామ్ మరియు భారతదేశం యొక్క నీలి విప్లవం చొరవతో సమలేఖనం చేస్తూ ఖూఆలో ముఖ్యంగా మత్స్య మరియు ఆక్వాకల్చర్‌లో సేవలను అందించడంలో భారతదేశం యొక్క సంభావ్యత నొక్కి చెప్పబడింది.

దీని తర్వాత చెన్నైలోని BOBP-IGO డైరెక్టర్ డాక్టర్. ఖ. కృష్ణన్ ప్రసంగించారు, "నీటి క్రింద జీవితం-చిన్న-స్థాయి మత్స్య పరిశ్రమలో సవాళ్లు మరియు ముందుకు సాగే మార్గం" అనే క్లిష్టమైన అంశంపై చర్చించారు. చిన్న తరహా చేపల పెంపకాన్ని నిర్వచించడంలో సవాళ్లు మరియు మొత్తం క్యాచ్‌లో వాటి సహకారం తగ్గడం గురించి చర్చించారు. వాతావరణ మార్పు దుర్బలత్వం, భద్రతా సమస్యలు మరియు డేటా కొరత వంటి కీలక సమస్యలు గుర్తించబడ్డాయి. ప్రతిపాదిత పరిష్కారాలలో ఇప్పటికే ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవడం, అంకితమైన సరఫరా గొలుసులను సృష్టించడం మరియు మత్స్య నిర్వహణకు సమగ్రమైన విధానానికి ప్రాధాన్యతనిస్తూ ఇంధన-సమర్థవంతమైన క్రాఫ్ట్‌ను ప్రోత్సహించడం వంటివి ఉన్నాయి.

అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

ఖమ్మం నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం తనికెళ్ళ, అమ్మపాలెం గ్రామాలలో గడల నరేంద్ర స్వామి, జడ మల్లేష్ లు శనివారం అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వైరాని యోజకవర్గ ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివా సరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మరోశయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, కొర్ర రమేష్, చల్లా నరసింహారావు, బండి లక్ష్మీనా రాయణ, షేక్ గౌస్ పాషా, తదితరులున్నారు.

కేంద్ర మంత్రి శ్రీ మనోహర్ లాల్ లెహ్‌లో పవర్ మరియు హౌసింగ్ మరియు పట్టణ వ్యవహారాల రంగాల పనితీరుపై సమీక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 23:కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్‌లోని విద్యుత్ మరియు గృహనిర్మాణ శాఖల పనితీరును కేంద్ర విద్యుత్ మరియు గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఈరోజు లేహ్‌లో సమీక్షించారు. కేంద్ర మంత్రి మూడు రోజుల యూటీ పర్యటనలో ఉన్నారు.

ఈ సమావేశంలో సంబంధిత శాఖల పనితీరుపై మంత్రికి సవిస్తరమైన పరిశీలనను అందించి, సంబంధిత అధికారులు సాధించిన కార్యక్రమాలను ప్రశంసించారు. శాఖల పనితీరు పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు మరియు ఈ ప్రాంతంలోని కఠినమైన భూభాగాల కారణంగా ఇక్కడి శాఖలు ఎదుర్కొంటున్న లోటుపాట్లు మరియు ఇబ్బందులను అధిగమించడానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. లడఖ్‌లో వ్యర్థ పదార్థాలను 100 శాతం ప్రాసెసింగ్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈరోజు ప్రాజెక్టుకు సంబంధించిన సవివరమైన నివేదికను తనకు అందించామని మంత్రి తెలిపారు. సఫాయి మిత్రల పని పరిస్థితులను మెరుగుపరిచేందుకు మంత్రిత్వ శాఖ ఆసక్తిగా ఉందని, తద్వారా వారు తమ విధులను నిర్వర్తిస్తున్నప్పుడు ఎలాంటి వృత్తిపరమైన ప్రమాదాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్) 2.0 కింద గౌరవనీయ మంత్రి ఆదేశాలు ఇచ్చారు. , నీటి సరఫరా మరియు మురుగునీటి శుద్ధి కర్మాగారం ప్రాజెక్టులకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు లేహ్ మరియు కార్గిల్ ప్రాంతాలను వీలైనంత త్వరగా ఖరారు చేయాలి. సకాలంలో డిపిఆర్‌ల తయారీ మరియు ఆమోదం ఈ కీలకమైన ప్రాజెక్ట్‌లను సజావుగా అమలు చేయడానికి నిర్ధారిస్తుంది, ఇది లేహ్ మరియు కార్గిల్ రెండింటిలో మొత్తం అభివృద్ధికి మరియు జీవన నాణ్యతకు దోహదపడుతుంది.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ప్రయోజనాలను పొందేందుకు యూటీలో నిరాశ్రయులైన ప్రజలందరి సర్వే నిర్వహించనున్నట్లు శ్రీ మనోహర్ లాల్ తెలిపారు. లడఖ్‌లో ఎవరూ నిరాశ్రయులైనట్లు మంత్రిత్వ శాఖ నిర్ధారిస్తుంది. ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులందరికీ ఆర్థిక సహాయం అందించామని, ఎవరూ బయట పడకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

లడఖ్ విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున సౌరశక్తిని అభివృద్ధి చేసే అవకాశం ఉందని మంత్రి అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయని, ఇది స్థానిక అవసరాలను తీర్చడమే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల ఇంధన అవసరాలను తీర్చడంలో సహాయపడుతుందని ఆయన మీడియాకు తెలియజేశారు.

చలికాలంలో విద్యుత్ శాఖ ఎదుర్కొంటున్న సవాళ్లను మంత్రి ప్రస్తావిస్తూ, కఠినమైన శీతాకాల నెలలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా భారత ప్రభుత్వం అదనపు కోటా నుండి జు నుండి అదనపు విద్యుత్ డిమాండ్లను తీర్చడం జరుగుతోందని మంత్రి చెప్పారు. విద్యుత్ శాఖలోని మానవ వనరుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

యూటీలో పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం గురించి మంత్రి మాట్లాడుతూ, రూ. 1,080 కోట్లు ఇప్పటికే మంజూరు కాగా, కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. శ్రీ మనోహర్ లాల్ మాట్లాడుతూ నుబ్రా వ్యాలీ మరియు జన్స్కార్ వ్యాలీ వరకు విద్యుత్ సరఫరా మరియు పంపిణీ లైన్లను త్వరితగతిన ఏర్పాటు చేస్తామని, ఇది రెండు ప్రాంతాల ఇంధన అవసరాలను తీర్చడంలో ఎంతగానో దోహదపడుతుందని నిరూపించబడింది. ప్రాజెక్టులకు సంబంధించిన అడ్డంకులను తొలగించేందుకు యుద్ధప్రాతిపదికన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఎల్లప్పుడూ సినిమా విజయానికి దోహదపడుతుంది.. నిత్యా మీనన్

న్యూఢిల్లీ, నవంబర్ 23:జాతీయ అవార్డు గెలుచుకున్న నటి నిత్యా మీనన్ 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఎఈఈఎ)లో నటన కళపై తన లోతైన అంతర్దృష్టిని పంచుకున్నారు. గోవాలోని పనాజీలోని ఐఎఫ్ఎఫ్ఐలో కాలా అకాడమీలో 'క్యారెక్టర్ అండ్ యాక్టర్: ది పవర్ ఆఫ్ న్యూయాన్స్' అనే అంశంపై జరిగిన ఇన్-కన్వర్సేషన్ సెషన్‌లో ఆమె ప్రసంగించారు.

తిరుచిత్రంబళం మరియు ఓకే కన్మణి వంటి చిత్రాలలో ఆమె సూక్ష్మమైన నటనకు ప్రసిద్ధి చెందింది, జాతీయ అవార్డు గ్రహీత సూక్ష్మత యొక్క శక్తి, భావోద్వేగ ప్రామాణికత యొక్క ప్రాముఖ్యత మరియు సంక్లిష్టమైన, వాస్తవ-ప్రపంచ పాత్రలను చిత్రీకరించడంలో ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు.

నిత్య తన చిత్రాలను ఎంచుకునే ప్రక్రియను ప్రతిబింబించడం ద్వారా మరియు గతంలో "తేలికపాటి" పాత్రలను పోషించినందుకు విమర్శలను ఎదుర్కొంటూ ప్రారంభించింది. అధికారిక పద్ధతి నటనా విధానాన్ని అనుసరించనప్పటికీ, ఆమె తయారీలో ప్రపంచాన్ని గమనించడం, దృశ్యాలను దృశ్యమానం చేయడం మరియు పాత్రలతో అకారణంగా కనెక్ట్ చేయడం వంటివి ఉంటాయి. ఆమె కోసం, నటన అనేది భావోద్వేగ సంబంధానికి సంబంధించినది, వ్యక్తిగత అనుభవం అవసరం లేదు, ఉదాహరణకు, తల్లిని చిత్రీకరించడానికి జీవించిన అనుభవం కంటే తాదాత్మ్యం మరియు భావోద్వేగ గుణకం (ఇఖి) అవసరం.

దృఢత్వం మరియు విశ్వాసం లేకపోవడం నటుడి నటనకు ఆటంకం కలిగిస్తుందని ఆమె వ్యక్తం చేసింది. ప్రజలు మరియు అనుభవాలకు వశ్యత మరియు నిష్కాపట్యత చాలా ముఖ్యమైనవి, అలాగే స్వీయ-భరోసా కూడా ఆమె జోడించారు. వేగవంతమైన షెడ్యూల్ యొక్క ఒత్తిడి లేకుండా నటీనటులు వారి భావోద్వేగాలను ట్యాప్ చేయడంలో సహాయపడటానికి ఆమె నిశ్శబ్ద వాతావరణం యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పింది.

సంస్కృతులు మరియు ప్రాంతాలలో ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అయ్యే ఆమె సామర్థ్యానికి ఆమె హృదయ-కేంద్రీకృత విధానం మరియు భావోద్వేగ నిష్కాపట్యతను కీర్తించింది, ఆమె ప్రదర్శనలు విశ్వవ్యాప్తంగా సాపేక్షంగా ఉంటాయి.

ఒక నటుడి అంతర్గత భావాలు లేదా పాత్ర వారు పోషించే పాత్రలపై ఎలా ఎక్కువ ప్రభావం చూపుతుందనే దాని గురించి ఆమె మాట్లాడుతూ, "ఇంతకుముందు నాలో చాలా వేదన ఉందని నేను నమ్ముతున్నాను కాబట్టి విచారాన్ని వ్యక్తం చేయడం లేదా ఏడ్వడం నాకు సులభంగా ఉండేది. ఒకప్పుడు కొన్ని ఎమోషనల్ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా ఉండేవి మరియు షాట్ లేదా సన్నివేశం పూర్తయిన తర్వాత నేను చాలా ఉపశమనం పొందాను. ఈ రోజు, నేను వెనక్కి తిరిగి చూస్తే, నాకు ఏడవడం కష్టంగా అనిపిస్తుంది. బహుశా నేను పెరిగేకొద్దీ సంతోషకరమైన వ్యక్తిగా మారుతున్నాను. ఎమోషనల్ అథెంటిసిటీ అనేది చాలా ముఖ్యమైనది,

ఆమె తన భావోద్వేగాల చిత్తశుద్ధి తన పనిని నడిపిస్తుంది, పాత్ర చుట్టూ ఉన్న బాహ్య పరిస్థితులు కాదు అని ఆమె పంచుకుంది.

కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమలో నటీమణులకు ఎక్కువ అవకాశాలు లభిస్తున్నాయని, సినిమాల్లో మహిళలకు ఎక్కువ గౌరవం లభిస్తోందని ఆమె అన్నారు. ముగింపులో, ప్రేక్షకుల చైతన్యాన్ని కదిలించడమే సినిమా ఉద్దేశమని నిత్య నొక్కిచెప్పారు.

"ఒక సినిమా మానసికంగా లేదా మేధోపరంగా నిమగ్నమవ్వడంలో విఫలమైతే, అది దాని ప్రాముఖ్యతను కోల్పోతుంది" అని ఆమె వ్యక్తం చేసింది.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..

అమరావతి, నవంబర్ 23:నంద్యాల జిల్లా నంది కొట్కూరు పట్టణంలోని ఏబీఎం పాలెంకు చెందిన ప్రవీణ్ కుమార్ కొణిదేలలో అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మూడు రోజుల నుంచి కనిపించకుండా పోయిన ప్రవీణ్ కుమార్ శనివారం కొణిదేలలోని చేపల ట్రక్కులో శవమై కనిపించాడు. కొణిదేల గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.ప్రవీణ్ కుమార్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. డాగ్స్ ద్వారా అనుమానాలు నివృత్తి చేయాలని మృతిచెందిన ప్రవీణ్ కుమార్ బంధువులు, మహిళలు ఆందోళన వ్యక్తం చేయడం విశేషం.

సర్వే వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలి...

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యా.

హన్మకొండ, నవంబర్ 22: (నేటినిజం ప్రతినిధి)సామాజిక ఆర్థిక

విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈ నెల 30వ తేదీ నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేయడంపై ఎంపీడీవోలు, ఎంపీఓ, ఎంపీ ఎస్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లు శనివారం (23/11/2024) నుండి 30వ తేదీ వరకు వివరాల నమోదును పూర్తి చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్రపరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈడీఎం శ్రీధర్, ఎంపిడివోలు, ఎంపీఓలు, ఎంపీ ఎస్ ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల రక్షణే ధ్యేయం - పవన్ కల్యాణ్

-బాధితులకు తక్షణ న్యాయం చేయాలి
-ల్యాండ్ గ్రాబింగ్ ప్రివెంటివ్ యాక్ట్ ను పటిష్టంగా అమలు చేద్దాం
-తక్షణమే కేసు పెట్టండి .. విచారించండి
-పోలీసులకు ఏపీ డిప్యూటీ సీఎం ఆదేశం

అమరావతి, నవంబర్ 23: రెవెన్యూ, పంచాయతీ, దేవాదాయ శాఖల పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలు, బలవంతపు భూసేకరణ ఘటనలపై తనకు చాలా ఫిర్యాదులు అందుతున్నాయని.. బాధితులు, సంబంధిత శాఖల నుంచి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో ఈ పోస్ట్ చేశారు. తనకు వచ్చిన ఫిర్యాదుల్లో గణనీయమైన సంఖ్యలో కాకినాడతో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, కాకినాడ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ నివేదికలకు ప్రాధాన్యం ఇచ్చి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలను కోరారు. తమ ఏన్డీఏ కూటమి ప్రభుత్వ పరిపాలన నాలుగు దశాబ్దాల నాటి ఫ్రేమ్‌వర్క్‌ను సమగ్రంగా మార్చేలా ఉంటుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధం) చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. ఈ కొత్త చట్టంలో కఠినమైన జరిమానాలు, బాధితులకు పరిహారం, ప్రభుత్వ భూముల రక్షణ, ప్రత్యేక కోర్టుల ఏర్పాటు, నివారణ చర్యలు, మెరుగైన భూ రికార్డులు, టైటిల్ వెరిఫికేషన్, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ ఉంటాయని అన్నారు.

తమ ప్రభుత్వం భూములను రక్షించడం, బాధితులకు న్యాయం చేయడం, రాష్ట్ర వనరులను రక్షించడంలో నేరస్థులను బాధ్యులను చేయడంలో కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల అక్రమణలు, దౌర్జన్యంగా భూ దురాక్రమణలపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, బాధితులు, సంబంధిత శాఖల నుంచి ఇలాంటి ఫిర్యాదులు అందినపుడు వెంటనే స్పందించాలని పోలీస్ శాఖకు పవన్ కల్యాణ్ సూచించారు.

పుట్టపర్తి సన్నిధిలో గవర్నర్..

అమరావతి, నవంబర్ 23:పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో కుష్వంత్ హాలు నందు శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఎమ్మెల్యేలు మడకశిర ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనస్వాగతం పలికిన అధికారులు..

శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకల్లో భాగంగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలోని సాయి శ్రీనివాస్ గెస్ట్ హౌస్ లో ఘన స్వాగతం లభించింది. పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్.జె.రత్నాకర్, పుట్టపర్తి డిఎస్ పి విజయకుమార్, తహసీల్దార్ లు అనుపమ, నీలకంఠ రెడ్డి, రంగనాయకులు, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, తదితరులు గవర్నర్ ను, కలిసి పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి పీఠం కోసం షిండే పట్టు ..

-అత్యధిక స్థానాలు సాధించిన పార్టీ బిజెపి
-బిజెపికే ముఖ్యమంత్రి పీఠం దక్కాలంటున్న ఎమ్మెల్యేలు
-ముఖ్యమంత్రి పోస్ట్ ఇచ్చేది లేదంటున్న ఏకనాథ్ షిండే

ముంబై, నవంబర్ 23: అధికార మహాయతి కూటమి రెండో సారి మహారాష్ట్రలో అధికారం చేపట్టనుంది. ఇప్పటికే మెజార్టీకి అవసరమై 145 సీట్ల కంటే అదనంగా 70 స్థానాలు అధికంగా సాధించింది. దీంతో కూటమిలో ముఖ్యమంత్రి సీటు కోసం నేతల మధ్య పోటీ నెలకొంది. బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్, శివసేన (షిండే వర్గం) చీఫ్, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ (అజిత్ వర్గం) చీఫ్ అజిత్ పవార్ లతో పాటు పలువురు ఇతర కీలక నేతలు కుర్చీ కోసం పట్టుపడుతున్నారు. బిజెపికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చేది లేదంటూ ఏక్ నాథ్ షిండే వర్గీయలు తేల్చి చెబుతున్నారు..

తమ వల్ల తిరిగి అధికారం వచ్చిందని, ఆ పదవి తమ పార్టీకే దక్కాంటున్నారు ఆ పార్టీ నేతలు . ఆయా పార్టీల్లో కిందిస్థాయి నేతలు తమ నేతే కాబోయే సీఎం అంటూ జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. అజిత్ పవార్ పార్టీ నేతలైతే ఓ అడుగు ముందుకు వేసి మహారాష్ట్ర సీఎం అజిత్ పవార్ అంటూ పోస్టర్లు కూడా పలు సిటీల్లో అతికించారు. దీనిపై బీజేపీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఫడ్నవీస్ స్పందిస్తూ.. ఫలితాలు వెలువడ్డాక కూటమి నేతలంతా కూర్చుని ముఖ్యమంత్రిని ఎన్నుకుంటామని వివరణ ఇచ్చారు. ఇక ఈ నెల 25వ తేదిన బిజెపి శాసన సభ పక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలోబిజెపి ఎమ్మెల్యే లు తమ నేతను ఎన్నుకోనున్నారు.. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం దేవంద్ర ఫడ్నవీస్ బిజెపి పక్ష నేతగా ఎన్నిక కావచ్చని అంటున్నారు.. ఇది ఇలా ఉంటే ఈ నెల 26న కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది.

బీహార్ ఏప్రిల్ 2025లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ మరియు పారా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది -డాక్టర్ మాండవ్య

న్యూఢిల్లీ, నవంబర్ 23:వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2025కి బీహార్ ఆతిథ్యం ఇవ్వనుంది. బీహార్‌లోని యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ యొక్క ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ దేశంలోని ఖేలో ఇండియా మ్యాప్‌కు కొత్త చేరిక అవుతుంది.

సమ్మర్ ఒలింపిక్స్ తరహాలో తొలిసారిగా ఖేలో ఇండియా పారా గేమ్స్ కూడా బీహార్‌లో జరగనున్నాయి. పారా గేమ్స్ యూత్ గేమ్‌లను అనుసరిస్తాయి మరియు రెండు గేమ్‌ల మధ్య 10 నుండి 15 రోజుల గ్యాప్ ఉంటుంది. పారా గేమ్స్ తొలి ఎడిషన్ గతేడాది ఢిల్లీలో జరిగింది.

"ఖేలో ఇండియా క్రీడలను దేశంలోని ప్రతి మూలకు తీసుకురావాలనేది ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత. ఈ విజన్‌కు అనుగుణంగా, బీహార్ ఒకటి కాదు రెండు ఎడిషన్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. 2047 నాటికి విక్షిత్ భారత్ దృష్టిని సాకారం చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. బీహార్ ఇటీవల ప్రధాన క్రీడా ఈవెంట్‌లను నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రదర్శించింది" అని కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అన్నారు.

బీహార్ ఇటీవల రాజ్‌గిర్‌లో మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ ఛాంపియన్‌షిప్‌కు ఆతిథ్యం ఇచ్చింది. ఇదే ఛాంపియన్‌షిప్‌లో భారత్ పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతక విజేత చైనాను ఓడించి ఖండాంతర టైటిల్‌ను నిలబెట్టుకుంది.

గతంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2023 ఈ ఏడాది జనవరిలో తమిళనాడులో జరిగింది. "దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మేము క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నాము. బీహార్ సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యం కూడా అందరికి ఒక ముఖ్యమైన ఆకర్షణ. బలమైన దేశాన్ని నిర్మించడానికి రాష్ట్ర వారసత్వాన్ని స్వీకరించడం మరియు జరుపుకోవడం చాలా అవసరం, ''అని డాక్టర్ మాండవ్య జోడించారు.

మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మరియు అట్టడుగు స్థాయి నుండి క్రీడాకారులకు మద్దతునిచ్చే మంత్రిత్వ శాఖ యొక్క ప్రణాళికలలో బీహార్ అంతర్భాగంగా ఉంది.

ఖేలో ఇండియా ప్రోగ్రామ్‌లో టాలెంట్ డెవలప్‌మెంట్ ప్రధాన అంశం మరియు క్రీడల విభాగం అభివృద్ధి కార్యక్రమాలలో బీహార్ కూడా ప్రధాన లబ్ధిదారుగా ఉంది. బీహార్‌లో 38 ఖేలో ఇండియా కేంద్రాలు ఉన్నాయి మరియు ఒక ఖేలో ఇండియా స్టేట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అన్ని స్థాయిలలోని అథ్లెట్లకు సేవలు అందిస్తోంది. దీనికి అదనంగా మూడు సాయి శిక్షణా కేంద్రాలు ఉన్నాయి.

బీహార్‌లో జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్‌ల మరిన్ని వివరాలు రాబోయే వారాల్లో భాగస్వామ్యం చేయబడతాయి.

ఆస్పత్రికి వెళితే !.. చిన్నారి ప్రాణమే పోయింది

-హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఘటన
-ఆందోళన వ్యక్తం చేస్తున్న చిన్నారి బంధువులు

హైదరాబాద్, నవంబర్ 23: ప్రస్తుతం కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. డబ్బులు సంపాదనే ధ్యేయంగా ఉంటూ సరైన వైద్యసేవలు అందించకపోవడంతో ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఐదేళ్ల చిన్నారి కంటి నలుసు పడిందని హాస్పిటల్ కు పోతే ఆపరేషన్ అని చెప్పి నిర్లక్ష్యంగా బలితీసుకున్నారు. అన్విక (5) కంటిలో నలక పడిందని హైదరాబాద్ హబ్సిగూడలోని ఓ ఐ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లారు.

కంటిలో నలక తీసేయాలంటే సర్జరీ చేయాలని డాక్టర్లు సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్విక సర్జరీ చేసేముందు మత్తు ఇంజక్షన్ ఇచ్చారు. మత్తు ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికే పాప హార్ట్ ఆగిపోయింది. హార్ట్ బీట్ ఆగిపోవడంతో ఐ హాస్పిటల్ డాక్టర్లు అప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియకుండా అన్వికను ఎల్బీనగర్ పిల్లల హాస్పిటల్ కు తరలించారు. ఆ హాస్పిటల్ వైద్యులు పాప మృతి చెందినట్లు నిర్ధారించారు. తీరా తల్లిదండ్రులకు తెలియడంతో లబోదిబోమన్నారు. ఐ ఆస్పత్రి నిర్లక్ష్యమే మృతికి కారణమని బంధువులు ఆరోపించారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాభవం.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ కీలక సూచన

హైదరాబాద్, నవంబర్ 23:మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని జనం తిరస్కరించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ భవిష్యత్ కు ప్రాంతీయ పార్టీలే గట్టి పునాదులన్న సందేశం ఇచ్చే విధంగా రెండు రాష్ట్రాల ప్రజలు తమ తీర్పు ఇచ్చారని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీకి బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని దయనీయ పరిస్థితిలో కాంగ్రెస్ ఉందని చెప్పారు. కేవలం కాంగ్రెస్ చేతగానీ, అసమర్థ విధానాల కారణంగానే బీజేపీ మనుగడ కొనసాగుతుందని అన్నారు.

ప్రాంతీయ పార్టీలు బలంగా లేని చోట మాత్రమే బీజేపీ గెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. తమ చేతగానితనాన్ని, అసమర్థతను గుర్తించాల్సింది పోయి ఇప్పటికీ సిగ్గు లేకుండా ప్రాంతీయ పార్టీలను ఎలా అంతం చేయాలన్న కుట్రపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టిందని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయాలన్న కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. బీజేపీ తక్కువ కాదని విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి దేశంలో ప్రాంతీయ పార్టీలు ఉండొద్దన్నట్లుగా కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ కుట్రలో భాగంగానే ప్రాంతీయ పార్టీలు చేసిన అభివృద్ధి, వారి ప్రాంతాల కోసం నిబద్ధతతో కృషి చేసిన విధానాలపై కూడా కాంగ్రెస్, బీజేపీ లు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ లు ఎన్ని కుట్రలు చేసిన ప్రాంతీయ పార్టీలను ఏమీ చేయలేరని స్పష్టం చేశారు.

మహారాష్ట్ర లో కాంగ్రెస్ ఘోర ఓటమి నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి

కేటీఆర్ చురకలు అంటించారు. తెలంగాణలో ఏదో పొడిచేశామని మీరు చేసిన అబద్ధపు ప్రచారాలను మరాఠా ప్రజలు నమ్మలేదని అన్నారు. మీ ప్రచారాలు, ప్రసంగాలు, బ్యాగులు, ఛాపర్లు అన్ని కూడా మీ పార్టీని ఘోర ఓటమి నుంచి కాపాడలేకపోయాయని విమర్శించారు. ఇకనైనా ముఖ్యమంత్రి పదవికి న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా తన ప్రాథమిక కర్తవ్యంపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే పని మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సలహా ఇచ్చారు.

వచ్చే ఎన్నికల్లో గెలవడం ఖాయం.. ధన్ పాల్

నిజామాబాద్, నవంబర్ 23:మహారాష్ట్రలో కాంగ్రెస్ కి పట్టిన గతే తెలంగాణలో కూడా పడుతుందనీ, మహారాష్ట్ర మహాయుతిదేనని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ అన్నారు. మహారాష్ట్ర రిజల్ట్స్ తో ముఖ్యమంత్రి రేవంత్ కు కుర్చీ భయం పట్టుకుందన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిఖిల్ సాయి చౌరస్తాలో మహారాష్ట్ర ఫలితాలపై విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచుకొని, టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ

కాంగ్రెస్ గ్యారంటీల మోసానికి మరాఠ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. మోదీ నాయకత్వంలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని మరాఠ ప్రజలు మరోసారి డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకు న్నారని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఓటరు మహాశయులందరికీ పేరు, పేరున ధన్యవాదములు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్ రద్దు చేస్తుందన్న అబద్ధపు ప్రచారం చేసి కుట్ర చేసిన కాంగ్రెస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

ఈవీఎంల గోల్ మాల్ జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణపై కూడా ప్రభావం చూపుతాయన్నారు. తెలంగాణ మంత్రులందరూ ఆలోచనలో పడ్డారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయకపోతే వచ్చే స్థానిక, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నం పెట్టిన సంస్థకే కన్నం.. రూ.కోట్లలో నష్టం

అమరావతి, నవంబర్ 23: అన్నం పెట్టిన సంస్థకే ఇద్దరు కన్నం పెట్టారు. అక్రమ మార్గంలో కోట్లు మళ్ళించారు. ఆలస్యంగా గుర్తించిన సంస్థ యాజమాన్యం ఆ ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చిన ఘటన కర్నూల్ నగర పరిధిలో చోటుచేసుకుంది.

కర్నూలు నగరంకు చెందిన హరికృష్ణ, మునిస్వామిలు అబ్బ బజాజ్ షోరూమ్ లో పనిచేస్తున్నారు. అయితే వీరు తమ షోరూమ్ లోని స్పే ర్ పార్ట్స్ అమ్ముకొని ఆ నగదు తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. కంపెనీ ఆడిట్ లో భాగంగా లెక్కల్లో తేడాలు వచ్చాయి. దీంతో యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు తామే నేరం చేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు వెల్లడించారు. గత నాలుగేళ్లుగా రూ. 2.36కోట్ల నగదును కాజేశారని గుర్తించినట్లు వెల్లడించారు.

సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపటాలి

మెదక్, నవంబర్ 23:సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్స్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల, కేజీబీవీ, రెసిడెన్షియల్, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా, నాణ్యమైన ఆహారం అందించే అంశంపై సంబంధిత, అన్ని సంక్షేమ వసతి గృహాల జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ముడి సరుకులు నిలువచేసే స్టోర్ రూమ్ లో పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలు క్లీనింగ్లో జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సబ్బుతో చేతులు కాళ్లు శుభ్రపరచుకోవాలని, నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలు తో మెనూ సిద్ధం చేయాలన్నారు. భోజనం సిద్ధం చేసి పాఠశాల వసతి గృహాల విద్యార్థులకు అందించేటప్పుడు తప్పనిసరిగా వంటను టేస్ట్ చేయాలని, ఆ విధంగా చేసిన యెడల ఆహార పదార్థాల నాణ్యత రుచులు తెలుస్తాయని, ఏమైనా ఆహారం కల్తీ జరిగిన వెంటనే గుర్తించి విద్యార్థులకు ఆహారం వలన పాయిజన్ జరగకుండా చర్యలు చేపట్టి వచ్చున్నారు.పప్పులు, ఇతర దినుసులు మరియు ఇతర సరఫరా సామగ్రి నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ఆర్.ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడు సార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపింస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే మంగళ, బుధవారాలలో వంట చేసే సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని శిక్షణలో పాఠశాలలు,హాస్టల్స్ లో సన్న బియ్యం తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం తయారు చేసి పరిశుభ్రతతో విద్యార్థిని విద్యార్థులకు వడ్డించే విధానం పూర్తి అవగాహన చేయాలన్నారు.ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఏదేని నాణ్యతలో లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధి కారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని వసతి గృహాలును మండల ప్రత్యేక అధికారులు, లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సేకరించాలని సూచించారు.అంతకుముందు హైదరాబాదు నుండి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అన్ని జిల్లా కలెక్టర్లకు సంక్షేమ వసతిగృహాల నాణ్యమైన భోజనం అందించడం పై సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సెల్ కాన్ఫరెన్సే మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ వసతిగృహాల్లో సమస్యల నివృత్తికి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఇందులో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారిగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, పౌరసరఫరాల శాఖ అధికారి వీరందరూ సమన్వయంతో అన్ని సంక్షేమ వసతిగృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, లోటుపాట్లను సవరించే ప్రక్రియ చేపట్టేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి, శశికళ,బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్, మైనారిటీ సంక్షేమ అధికారి జె మాళ్ళనాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

మియాపూర్ శ్రీచైతన్యలో ఇంటర్ విద్యార్థి బలవన్మరణం

హైదరాబాద్, నవంబర్ 23:హైదరాబాద్ నగరంలోని మియాపూర్ కల్వరి టెంపుల్ సమీపాన ఉన్న శ్రీచైతన్య లో చదువుతున్న ఇంటర్ విద్యార్థి కౌశిక్ రాఘవ (17) ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీచైతనలో ఇంటర్ ఎంపీసీ చదువుతున్న విద్యార్థి కౌశిక్ రాఘవ ఆత్మహత్యకు కారణాలు తెలియడం రాలేదు. శనివారం ఉదయం హాస్టల్ గదిలో ఉరికి వేలాడుతూ కౌశిక్ మృత దేహం కనిపించిందని సిబ్బంది తెలిపారు. తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నంత కారణాలు లేవని, దీనిపై దర్యాప్తు చేయాలని తల్లిదండ్రులు అన్నారు. కుమారుడు మృతి పలు అనుమానాల వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు

మెదక్, నవంబర్ 23: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఎంపిక కాబడినట్టు కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడ అభినందనీయమని,ఇందులో హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ్ సాన్ పల్లి గ్రామం, మెదక్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 ఇందిరమ్మ ఇండ్ల. సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో సొంత జాగా ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నర్సింలు, ఈడ

సోరెన్ వైపు సానుభూతి పవనాలు- నిండా మునిగిన బిజెపి

-జార్ఖండ్ లో బిజెపికి జైలు దెబ్బ
-హేమంత్ అధికారంలో ఉండగా బొగ్గు స్కామ్ లో అరెస్ట్
-ఈ ఎన్నికలలో ప్రచార అస్త్రం చేసుకున్న ఝార్ఖండ్ ముక్తీ మోర్చా
-కాంగ్రెస్, ఆర్జేడీతో జత కట్టిన జె ఎం ఎం
-57 స్థానాలలో ఇండియా కూటమి పాగా
-కేవలం 23 లోపు స్థానాలకే బిజెపి కూటమి పరిమితం
-మరోసారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టనున్న హేమంత్ సోరేన్

న్యూఢిల్లీ, నవంబర్ 23: మహారాష్ట్రలో అప్రతివిజయం సాధించిన బిజెపి కూటమికి జార్ఖండ్ లో మాత్రం బ్రేకులు పడ్డాయి.. జార్ఖండ్ అసెంబ్లీకి ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతలుగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇవాళ వెలువడుతున్నాయి. ఇందులో అధికార ఇండియా కూటమి దూసుకుపోతోంది.

. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తాజా సమాచారం మేరకు జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ఇండియా కూటమి 57 కి పైగా సీట్లను సాధించనుంది. ఇందులో హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం ఒక్కటే 35 సీట్లు సాధించింది. ఈ కూటవిలోని కాంగ్రెస్ కు 16 సీట్లు దక్కగా, మరో ఆరు స్థానాలు ఈ కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి . ఇక విపక్ష బీజేపీ కూటమి 23 సీట్లలో గెలవనుంది. వాటిలో బిజెపి 20 స్థానాలలో గెలుపు బాటలో ఉండగా, దాని మిత్రపక్షాలైన ఏజేఎస్యూ , జేడీయూ , లోక్‌జన్‌శక్తి(రామ్ విలాస్) పార్టీలు ఒక్కో స్థానం కైవసం చేసుకోనున్నాయి.

మొత్తం 81 స్థానాలున్న ఈ అసెంబ్లీలో అధికార పీఠం దక్కాలంటే 41 సీట్ల అవసరం.. ఈ మార్క్ ను ఇండియా కూటమి దాటేసింది. ప్రస్తుత ఎన్నికల్లో జేఎంఎం 43, కాంగ్రెస్ 30, ఆర్జేడీ 6, సీపీఐ(ఎంఎల్) నాలుగు చోట్ల పోటీ చేయగా, ప్రతిపక్ష ఎన్డీఏ కూటమి బీజేపీ 68, ఏజేఎస్యూ 10, జేడీయూ రెండు, లోక్‌జన్‌శక్తి(రామ్ విలాస్) పార్టీ ఒక చోట పోటీ చేశాయి.గతేడాది వరకూ ప్రభుత్వ వ్యతిరేకత ఎదుర్కొన్న సీఎం హేమంత్ సోరెన్ ఇప్పుడు తాజా ఫలితాలతో మరోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఈ రెండు పరిణామాల మధ్య ఏం జరిగిందన్నది ఆసక్తికరంగా మారింది. హేమంత్ సోరెన్, ఆయన పార్టీ జేఎంఎం సాధిస్తున్న విజయాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇంతలా జేఎంఎం పుంజుకోవడం వెనుక ఏం జరిగిందో ఓసారి చూస్తేఈ ఏడాది జనవరి 31న జార్ఖండ్ సీఎంగా ఉన్న హేమంత్ సోరెన్ ను ఈడీ బొగ్గు క్షేత్రాన్ని తనకు తాను కేటాయించుకున్న కేసులో ఢిల్లీలో అరెస్టు చేసి జైలుకు పంపింది. దీంతో ఆయన సీఎం పదవికి రాజీనామా చేసి బాబాయ్ వరసైన చంపై సోరెన్ కు పగ్గాలు అప్పగి ంచారు. సరిగ్గా ఆరు నెలల తర్వాత జూన్ లో హేమంత్ సోరన్ కు జార్ఖండ్ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. దీంతో ఆయన తిరిగి సీఎంగా పగ్గాలు స్వీకరించారు. ఈ ఆరు నెలల్లో హేమంత్ భార్య కల్పనా సోరెన్ రాష్ట్రమంతా తిరిగి సానుభూతి పోగేశారు. తన భర్తను అకారణంగా అరెస్ట్ చేశారంటూ బిజెపిని ఎండగట్టారు అమె. దీంతో జేఎంఎంకు భారీ గెలుపు లభించింది. బీజేపీకి ఓటమినీ మిగిల్చింది.

గతేడాది ఇదే తరహాలో ఏపీ స్కిల్ స్కాం కేసులో అప్పటి విపక్ష నేత చంద్రబాబును జగన్ సర్కార్ అరెస్టు చేసి 53 రోజులు జైల్లో పెట్టింది. దీంతో చంద్రబాబు, పవన్, బీజేపీ జట్టు కట్టి జగన్ ను గత ఎన్నికల్లో ముంచేశారు. అప్పట్లో చంద్రబాబు అరెస్టు ద్వారా జగన్ ఎంత పెద్ద తప్పిదం చేశారో తెలియడానికి ఎంతోకాలం పట్టలేదు. ఇప్పుడు జార్ఖండ్ లోనూ సోరెన్ అరెస్టు బీజేపీకి అలాంటి షాకే ఇచ్చింది. అంతిమంగా చంద్రబాబు ఎపిసోడ్ జార్ఖండ్ లో రిపీట్ అయినట్లయింది.

తీరిన నడక కష్టాలు.. ఇచ్చిన మాట నెరవేర్చిన ఎమ్మెల్యే

అమరావతి, నవంబర్ 23:తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదువుతున్న 10 మంది విద్యార్థినులకు నడక కష్టాలు తీరాయి. తాను మాట ఇచ్చిన పదిరోజుల్లోనే ఆ విద్యార్థుల కోరికను తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు తీర్చారు. చిన్నతనంలో తాను చదువుకునేందుకు పడిన కష్టాలను గుర్తు చేసుకుని.. ఈ దుస్థితి ఈ తరానికి ఉండకూడదని ముందుగా తనవంతు సాయం చేశారు.

వివరాల్లోకి వెళ్తే 10 రోజుల కిందట డిగ్రీ కాలేజీ నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకు ఎమ్మెల్యే శ్రీనివాసరావు వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆయనతో మాట్లాడుతూ.. తాము రాజుపేట హాస్టల్ లో చదువుతున్నామని, ప్రతీ రోజు రాను..పోను 6 కిలోమీటర్ లు నడుచుకుంటూ వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్య విన్న ఎమ్మెల్యే చలించిపోయారు. 10 రోజులలో సైకిల్స్ ఇస్తామని మాట ఇచ్చారు. ఈ మాటను శనివారం నెరవేర్చారు. ఆ 10 మంది విద్యార్థినులకు సైకిల్స్ అందచేశారు. థ్యాంక్యూ ఎమ్మెల్యే సార్.. థ్యాంక్ యూ వెరీమచ్ అంటూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

మీ పాలనలో విద్యా కుసుమాలు రాలిపోతున్నాయి- కవిత

హైదరాబాద్, నవంబర్ 23:రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల పరిస్థితిపై సమీక్షించాలని ఎమ్మెల్సీ కవి డిమాండ్ చేశారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రాణాలు కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి కనీసం 10 నిమిషాలైనా సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంటిలేటర్ పై ఉన్న విద్యార్థిని పరామర్శించడం బాధాకారంగా ఉందన్నారు. ఫుడ్ పాయిజన్ , కరెంట్ షాక్‌తో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల పాలనలో 42 మంది విద్యార్థులు మృతి చెందడం దారుణమని ఆమె మండిపడ్డారు. ఏకంగా 42 మంది విద్యార్థులు మృత్యువాత పడితే ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్లక్ష్యమని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది : బండి సంజయ్

కరీంనగర్, నవంబర్ 23:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు.

తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి...

-ప్రజావాణి, సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
-రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫిర్యాదులను పరిష్కరించాలి.
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి):ధరణి మాడ్యూల్స్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు ,ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ సమస్యలు, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, నూతన ఓటరు నమోదు - ఎస్ ఎస్ ఆర్ 2025, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ధరణి సమస్యల పరిష్కారం, ప్రజావాణి సమస్యల పరిష్కారం, నూతన ఓటరు నమోదు తదితరు అంశాలలో రెవిన్యూ యాంత్రాగం ప్రధాన భూమిక పోషించా లన్నారు. ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే క్లియర్ చేసేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు.ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులకు అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.. ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వచ్చే నెల మొదటి వరం లోగా పూర్తి చేయాలనీ అన్నారు . కొత్తగావచ్చే ప్రజావాణి ధరకాస్తులకన్నా ముందే పాతవాటిని పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు . మండల వారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అక్రమకట్టడలపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు , చెరువులు ,ప్రభుత్వ భూములను కబ్జితంగా కాపాడాలని అన్నారు , పట్టణాలలో ఎల్ ఆర్ ఎస్ అప్లీకేషన్ లను త్వరగా పూర్తిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దార్ లో పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం

- ఝార్ఖండ్ లో ఫలించిన భట్టి వ్యూహం
- జిల్లా కాంగ్రెస్ నాయకుల్లో జోరు
- పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): కేరళలో వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ... మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో అరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా ఝార్ఖండ్ లో తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రాజకీయ వ్యూహ రచన సైతం ఫలించిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంక గాంధీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు పాలేరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే కల్యాణి లక్ష్మి పథకం : ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, నవంబర్ 23: పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నాడు కేసీఆర్ ప్రభుత్వం పెట్టిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తెలిపారు. శనివారం అంబర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ మీరాబాయి, కార్పొరేటర్లు విజయ్ కుమార్‌గౌడ్, బి. పద్మావెంకట్‌రెడ్డి తదితరులతో కలసి 182 మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న నిలువాలని కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డల వివాహాలు ఎలాంటి ఆటంకం లేకుండా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష -రూ. 25 వేలు జరిమానా..

సంగారెడ్డి, నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి):వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేస్తే.. పదోపరకు ఆదాయం వస్తుందని, పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డిలో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి గంజాయి సాగు చేశాడు.

2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసు శనివారం సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి శ్రీమతి జయంతి గంజాయి సాగు వెంకటేశ్వర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు తో పాటు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే ఏ బి శాస్త్రి, అభినందించారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.

-సంగారెడ్డి, అందోల్ ఆర్డిఓ కార్యాలయాలు తనిఖీ.
-ప్రత్యేక ఓటర్ నమోదు పరిశీలన.
-సంగారెడ్డి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం.
-పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఓటర్ నమోదు, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వివరాలు ఎన్నికల కమిషనర్ కు తెలిపిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి, నవంబర్ 23: (నేటినిజం ప్రతిని ధి):రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెనింగ్ లను జిల్లాలోని సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా సంగారెడ్డి, ఆందోల్ ఆర్డీవో కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి , అందోల్ ఆర్డిఓ కార్యాలయాలలో నూతన ఓటరు పరిశీలించారు. ఆన్లైన్ వేగవంతంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశా ల లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిఎల్ఓ లతో మాట్లాడి ఫారం 6, 7, 8 ఆన్లైన్, సాధారణ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ 2025 ఓటరు నమోదు వివరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లాలోని ఆర్డీవోలు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారు.. హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 23: మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు గ్యారంటీల పేరుతో మహారాష్ట్రలో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలను నమ్మలేదని స్పష్టమైందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారని అన్నారు.

తెలంగాణలో మహిళలకు రూ.2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్రలో ?3,000 ఇస్తామనడం, రైతు భరోసా ఎగ్గొట్టడం, ఆసరా ధోఖ, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటివి మహారాష్ట్ర లో తీవ్ర ప్రభావం చూపెట్టాయని తెలిపారు. తెలంగాణ ప్రజలు ముంబై, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండటం వల్ల కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయి అనేది సుస్పష్టమని హరీశ్‌రావు అన్నారు.

జార్ఖండ్‌లో విజయం సాధించిన జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్‌కు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. హేమంత్ సోరెన్‌పై బీజేపీ పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీని చీల్చే ప్రయత్నాలను జార్ఖండ్ ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. బీజేపీ కక్ష సాధింపు విధానాలను ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని పేర్కొన్నారు.

కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించిన కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, నవంబర్ 23:రాష్ట్రంలోని విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాగా చదువుకొని తన భవిష్యత్తు తీర్చి దిద్దుకుదామని ఎన్నో కలలు కన్న అభం శుభం తెలియని అమ్మాయి ఫుడ్ పాయిజన్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడటం విచారకరమన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలని మండిపడ్డారు. హాస్టళ్లలో పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అంతేకాదు టీచర్లు కావాలంటూ విద్యార్థులు రోడ్డెక్కినా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. శైలజకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

శ్రీ కొమఱ్ఱాజు వెంకట మోహనరావు, పద్మావతీదేవి గార్ల స్మారకంగా
విశాలాక్షి
సాహిత్య మాస పత్రిక
మినీ హాస్యకథల పోటీ
నిర్వహిస్తోంది
రూ. 15,000/-ల బహుమతులు
ఒక్కో కథకు రూ.1,000/- చొప్పున 15 కథలకు బహుమతులు
● మూసపోసిన, తిరగరాసిన కథలు కాకుండా అందరినీ ఆకట్టుకొనే నూతన ఒరవడిలో ఉండే కథలకు ప్రాధాన్యత
● డి.టి.పి. అయితే 2 పేజీలు, చేతివ్రాతలో 3 పేజీలు మించరాదు మంచికథలకు నిడివి విషయంలో కాస్త వెసులుబాటు ఉంటుంది
● ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి
● హామీపత్రం మీద మాత్రమే రచయితల పేర్లు, ఫోన్ నంబర్లు ఉండాలి - కథల మీద రచయితల పేర్లు ఉండరాదు - జిరాక్స్ ప్రతులను పంపరాదు
● ఈ-మెయిల్, వాట్సాప్‌లలో కథలు పంపితే స్వీకరించబడవు - పోస్ట్ లేదా కొరియర్ ద్వారానే పంపాలి
ఇతర దేశాల వారికి మాత్రమే ఈ-మెయిల్‌లో కథలు పంపేందుకు అనుమతి
● బహుమతి పొందిన, సాధారణ ప్రచురణకి స్వీకరించిన కథలు 'విశాలాక్షి' పత్రికలో ప్రచురించటం జరుగుతుంది
● బహుమతి ప్రదానం జనవరి / ఫిబ్రవరిలో జరిగే 'విశాలాక్షి వార్షికోత్సవ సభ' లో చిరుసత్కారంతో జరుగుతుంది
కథలు మాకు చేరవలసిన చివరి తేది: 15-12-2024
రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 9440529785

ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, నవంబర్ 23:ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ అన్నారు. ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ శనివారం ఆశ వర్కర్లకు మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ఏడాది కావస్తున్నా హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్లకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లకు ఉమాదేవి, విజయలక్ష్మి, శశికళ, మానస, మమత, తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ విజయం పట్ల కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ హర్షం

ఖమ్మం నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): కేరళలో వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో అరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల,నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగోన్నారు. విద్యావంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంక గాంధీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు ఖమ్మం జిల్లా ప్రజల తరపున కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భారతదేశం భౌతిక, సామాజిక మరియు డిజిటల్ అవస్థాపనలో వేగంగా అభివృద్ధి సాధిస్తోంది: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 23:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో జరిగిన న్యూస్ 9 గ్లోబల్ సమ్మిట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. సభను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ శిఖరాగ్ర సమావేశం ఇండో-జర్మన్ భాగస్వామ్యానికి కొత్త అధ్యాయానికి అదనం అని అన్నారు. ప్రధాన మంత్రి, "నేటి సమాచార యుగంలో జర్మనీ మరియు జర్మన్ ప్రజలతో మనసమకూర్చడానికి భారతదేశం నుండి ఒక మీడియా గ్రూప్ ప్రయత్నిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఇది జర్మనీ మరియు జర్మన్ ప్రజలను అర్థం చేసుకోవడానికి భారతదేశ ప్రజలకు ఒక వేదికను అందిస్తుంది.

F.A.U సహకారంతో భారతదేశ టీవీ 9 ఈ సమ్మిట్‌ని నిర్వహిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. జర్మనీలోని స్టట్‌గార్ట్ మరియు బాడెన్-వుర్టెంబర్గ్ సమ్మిట్ యొక్క థీమ్ "ఇండియా-జర్మనీ: సస్టైనబుల్ గ్రోత్ కోసం ఒక రోడ్‌మ్యాప్'', ఇది భారతదేశం మరియు జర్మనీల మధ్య బాధ్యతాయుతమైన భాగస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుంది, ప్రధాని వ్యాఖ్యానించారు. గత రెండు రోజులుగా, హాజరైనవారు ఆర్థిక సమస్యలతో పాటు క్రీడలు మరియు వినోదాలకు సంబంధించిన అంశాలపై ఉత్పాదక చర్చల్లో నిమగ్నమై, రెండు దేశాల మధ్య విస్తృత సహకారాన్ని హైలైట్ చేశారని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారతదేశానికి యూరప్ యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ముఖ్యంగా భౌగోళిక రాజకీయ సంబంధాలు, వాణిజ్యం మరియు పెట్టుబడుల పరంగా, జర్మనీ భారతదేశం యొక్క ముఖ్య భాగస్వాములలో ఒకటిగా ఉంది. 2024 ఇండో-జర్మన్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ యొక్క 25వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది, ఇది ఒక చారిత్రాత్మక సంవత్సరం. ఛాన్సలర్ స్కోల్జ్ భారతదేశానికి చేసిన మూడో పర్యటన మరియు 12 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో జరుగుతున్న జర్మన వ్యాపారాల ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్‌తో పాటుగా ప్రధాన కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. జర్మనీ కూడా "ఫోకస్ ఆన్ ఇండియా" డాక్యుమెంట్‌ను మరియు దాని మొదటి దేశం-నిర్దిష్ట "భారతదేశం కోసం నైపుణ్యం కలిగిన కార్మిక వ్యూహం"ని కూడా విడుదల చేసింది, ఇది ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసింది, ప్రధాన మంత్రి జోడించారు.

ఇండో-జర్మన్ వ్యూహాత్మక భాగస్వామ్యం 25 ఏళ్లుగా కొనసాగుతుండగా, రెండు దేశాల మధ్య సంబంధాలు శతాబ్దాల నాటివని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యంగా, ఒక జర్మన్ యూరోప్ యొక్క మొట్టమొదటి సంస్కృత వ్యాకరణ పుస్తకాలను సృష్టించాడు మరియు జర్మన్ వ్యాపారులు తమిళం మరియు తెలుగు ముద్రణను ఐరోపాకు పరిచయం చేశారు. ప్రధాన మంత్రి మాట్లాడుతూ, "నేడు, జర్మనీలో దాదాపు 300,000 మంది భారతీయులు నివసిస్తున్నారు, అక్కడ 50,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారు. భారతదేశంలో, గత 3-4 సంవత్సరాలలో 1,800 జర్మన్ కంపెనీలు వి15 బిలియన్లను పెట్టుబడి పెట్టాయి. దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు వి34 బిలియన్ల వద్ద ఉంది మరియు ఈ వాణిజ్యం బలోపేతం కావడం వల్ల రాబోయే సంవత్సరాల్లో వృద్ధి కొనసాగుతుందని ప్రధాన మంత్రి తెలిపారు.

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అని, దీనితో వృద్ధికి భాగస్వామ్యం కావడానికి ప్రపంచం ఆసక్తిని కలిగి ఉందని ప్రధాని ఉద్ఘాటించారు. జర్మనీ యొక్క "ఫోకస్ ఆన్ ఇండియా" పత్రం భారతదేశం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తిస్తుంది. ఈ మార్పుకు గత దశాబ్దంలో భారతదేశం యొక్క సంస్కరణలు కారణమని చెప్పవచ్చు, ఇవి వ్యాపార పరిస్థితులను మెరుగుపరిచాయి, బ్యూరోక్రసీని తగ్గించాయి మరియు రంగాలలో విధానాలను ఆధునీకరించాయి. జీఎస్‌టీతో పన్నుల వ్యవస్థను సులభతరం చేయడం, 30,000కు పైగా అనుసరణలను తొలగించడం, బ్యాంకింగ్ రంగాన్ని స్థిరీకరించడం వంటి కీలక సంస్కరణలు ప్రధాన మంత్రి వివరించారు. ఈ ప్రయత్నాలు భారతదేశ భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాది వేశాయని, ఈ ప్రయాణంలో జర్మనీ కీలక భాగస్వామిగా కొనసాగుతుందని ప్రధాని మోదీ తెలిపారు.

మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న కోవూరి సత్యనారాయణ గౌడ్



సంగారెడ్డి నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతులుగాంచిన మహిమగల అమ్మగా కొలువుదీరిన మైసిగండి మైసమ్మను కుటుంబ సమేతంతో దర్శించుకున్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సతీమణి జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మొక్కుబడులను తీరుస్తూ అందర్నీ చల్లని దీవెనలతో సుఖ సంతోషాలతో చూసే తల్లి మైసిగండి మైసమ్మ తల్లి అని కొనియాడారు. ఇక్కడ ప్రతినిత్యం అమ్మవారిని భక్తి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా అర్చకులు పూజిస్తారని తెలియజేశారు. అదేవిధంగా ఇక్కడ ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీకి మరియు పురోహితులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మరియు మైసిగండి మైసమ్మ తల్లిని అందరూ దర్శించుకొని సుఖ సంతోషాలతో ఉండాలని అక్కడికి విచ్చేసిన భక్తులకు పేరుపేరునా కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం, అదానీ గ్రూప్‌ల మధ్య జరిగిన లంచాల కుంభకోణానికి చర్యలు తీసుకుంటాం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు

అమరావతి నవంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్)గత వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం, అదానీ గ్రూప్‌ల మధ్య జరిగిన లంచాల కుంభకోణానికి సంబంధించి అమెరికాలో దాఖలు చేసిన చార్జిషీట్ నివేదికలు ఏపి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్నాయని, దీనిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు శుక్రవారం తెలిపారు. అదానీ గ్రూప్ నుంచి ప్రభుత్వ అధికారులు లంచాలు అందుకున్నారనే ఆరోపణలతో గత వైఎస్సార్‌సిపి హయాం స్కామ్‌లో చిక్కుకుంది. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ, ఆ ఆరోపణలపై తమ ప్రభుత్వం అధ్యయనం చేసి చర్యలు తీసుకుంటుందని తెలిపారు."అమెరికాలో దాఖలు చేసిని అభియోగా పత్రాల నివేదికలు నా వద్ద ఉన్నాయి. అది పబ్లిక్ డొమైన్‌లో కూడా ఉన్నాయి. దానిని అధ్యయనం చేశాక చర్యలు చేపడతాము, మీకు కూడా తెలుపుతాము'' అని చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇదిలావుండగా వైఎస్ ఆర్ సిపి గురువారం తమ ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలన్నింటినీ కొట్టిపారేసింది. అదానీ గ్రూప్ తో నేరుగా ఒప్పందం ఏది చేసుకోలేదని తెలిపింది. మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డి పై ఆరోపణలు రుజువైతే, ఆయనే బాధ్యత వహించాలని కొందరు సభ్యులు సభలో కోరారు.

కారులో నగదు దొంగలించిన నిందితుడి అరెస్ట్.. నగదు స్వాధీనం

జోగులాంబ గద్వాల్, నవంబర్ 23: గద్వాల జిల్లా కేంద్రంలో కొద్ది రోజులు క్రితం పార్క్ చేసిన కారులోంచి నగదు ఎత్తుకెళ్లిన కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేసిన నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గద్వాల్‌లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న భాగ్యలక్ష్మి హోటల్ ముందు పార్క్ చేసిన కారులోంచి 3,60,000 రూపాయాల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. దీంతో బాధితుడు గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ మేరకు శనివారం ఎర్రవల్లి చౌరస్తాలో గద్వాల్ టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. 3,10,000 రూపాయాల నగదు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

అలాగే జిల్లాలో గత కొన్ని రోజులుగా నిరుద్యోగులకు రైల్వే డిపార్ట్‌మెంట్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుంచి 6,00,000 డబ్బులు వసూలు చేసిన అంకితను పోలీసులు అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

నేటి యాదవ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమంను జయప్రదం చేయండి

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ, కురుమ బంధుమిత్రుల వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన యాదవ సభ్యుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ... యాదవ మనసు మారధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమదిగా భావించి విజయవంతం చేయాలని, ప్రకృతిని ఆస్వాదించడమే ప్రధాన ఉద్దేశంగా అన్ని కులాల భోజనాల కార్యక్రమం కార్తీక మాసంలో జరుగుతుందని, పురాణాల ప్రకారం అనాదిగా శ్రీకృష్ణుని ఆదేశానుసారం యాదవులు మొట్టమొదట వనభోజన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, దానిలో భాగంగా ఖమ్మం నగరంలోని చెరుకూరి మామిడి తోటలో ఈనెల 24న జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం వర్గాలు, పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్, కొమరవెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ కురుమ, యాదవ సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు, జిల్లాలోని యాదవ కులానికి కురుమ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, డాక్టర్లు, న్యాయవాదులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జున యాదవ్, చింతల వెంకయ్య యాదవ్, అరిపిన్ని అశోక్ యాదవ్, అర్వలాల కృష్ణ, కేతబోయిన రాంబాబు, అర్వసత్యం, అల్లిక బక్కయ్య, అరవ బాబు, అరవ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ అదానీ, సాగర్‌లకు అమెరికా సమన్లు

న్యూయార్క్ నవంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: లాభదాయకమైన సోలార్ పవర్ కాంట్రాక్టులను పొందేందుకు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎఇఅ) వి265 మిలియన్లు (రూ. 2,200 కోట్లు) లంచంగా చెల్లించారనే ఆరోపణలపై తమ వైఖరిని వివరించడానికి అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్‌లకు సమన్లు అందాయి. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫార్మ్ నివాసానికి, అదే నగరంలోని అతని మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి 21 రోజుల్లోగా అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎఇఅ)కి సమాధానం ఇవ్వాలని సమన్లు పంపించారు. "ఈ సమన్లు మీకు అందిన 21 రోజులలోపు (మీరు స్వీకరించిన రోజును లెక్కించకుండా)? మీరు తప్పనిసరిగా ఫిర్యాది (ఎఇఅ)కి జతచేయబడిన ఫిర్యాదుకు సమాధానాన్ని అందించాలి లేదా ఫెడరల్ రూల్స్ ఆఫ్ సివిల్ యొక్క రూల్ 12 ప్రకారం మోషన్ చేయాలి విధానము" అని న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ద్వారా నవంబర్ 21న నోటీసు పంపించారు.

ఫిక్కి అవార్డును సొంతం చేసుకున్న చర్లపల్లి పారిశ్రామిక పార్క్

న్యూఢిల్లీ, నవంబర్ 23:ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో క్లీన్ ఇండస్ట్రియల్ పార్కులకు ఫిక్కి (ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆఫ్ ఇండియా) ప్రతిష్టాత్మక అవార్డులను అందజేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ సంస్థ అయిన టీజీఐఐసీ ఆధ్వర్యంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ పార్క్ "ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబుల్ ఛాంపియన్'' విభాగంలో ఫిక్కి అవార్డును సొంతం చేసుకుంది.

ఢిల్లీలో జరిగిన ఫిక్కీ అవార్డుల కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ ఘోయల్ చేతుల మీదుగా టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్ అవార్డును అందుకున్నారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు టీజీఐఐసీ పనితీరును, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు వచ్చే పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. పర్యావరణ అనుకూల పరిశ్రమల స్థాపనకు, మౌలిక వసతుల కల్పనకు సంస్థ అవలంబిస్తున్న ఆధునిక పద్ధతులు పెట్టుబడిదారులపైనే కాకుండా ప్రజలపైనా సానుకూల ప్రభావం చూపుతాయని అన్నారు.

అస్సాంలోని కజిరంగాలో నవంబర్ 26 నుండి 29 వరకు అంతర్జాతీయ టూరిజం మార్ట్

న్యూఢిల్లీ, నవంబర్ 23:ఇంటర్నేషనల్ టూరిజం మార్ట్ (ఎఐఓ) 12వ ఎడిషన్ అస్సాంలోని కజిరంగాలో 2024 నవంబర్ 26 నుండి 29 వరకు అస్సాంలోని కజిరంగాలో జరుగుతుంది. అంతర్జాతీయ టూరిజం మార్ట్ అనేది భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖచే నిర్వహించబడే వార్షిక కార్యక్రమం, ఇది దేశీయ మరియు అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం ఈశాన్య ప్రాంతం యొక్క పర్యాటక సామర్థ్యాన్ని హైలైట్ చేయడానికి రూపొందించబడింది. కొనుగోలుదారులు, అమ్మకందారులు, మీడియా మధ్య సహకారం మరియు పరస్పర చర్యలను పెంపొందించడానికి-అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర మరియు సిక్కిం వంటి ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల నుండి పర్యాటక వ్యాపారాలు మరియు వ్యాపారవేత్తలను ఒకచోట చేర్చడానికి ఈ కార్యక్రమం ఒక కీలక వేదికగా పనిచేస్తుంది. , ప్రభుత్వ సంస్థలు మరియు ఇతర వాటాదారులు.

ITM యొక్క 12వ ఎడిషన్ దాని విభిన్న స్థలాకృతి, గొప్ప వృక్షజాలం మరియు జంతుజాలం, శక్తివంతమైన జాతి సంఘాలు, పురాతన సంప్రదాయాలు, పండుగలు మరియు సమృద్ధిగా ఉన్న కళలు మరియు చేతిపనులకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంలో జరుగుతుంది. కాజిరంగా నేషనల్ పార్క్, యునెస్కో సైట్ మరియు గంభీరమైన ఒక కొమ్ము గల ఖడ్గమృగం యొక్క నివాసం, ఈ ఈవెంట్ యొక్క ఆకర్షణను మరింత పెంచింది. ITM యొక్క 12వ ఎడిషన్‌పై మీడియాకు బ్రీఫ్ చేస్తూ, ఈరోజు ఇక్కడ, టూరిజం, ఆఉ ఓబ. ముగ్డా సిన్హా ఈ కార్యక్రమానికి సుమారుగా హాజరయ్యే అవకాశం ఉందని తెలియజేసారు. అంతర్జాతీయ మరియు దేశీయ టూర్ ఆపరేటర్లు, హోటళ్లు మరియు హోమ్‌స్టే యజమానులు, టూరిజం సర్వీస్ ప్రొవైడర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లు మరియు అభిప్రాయాలను రూపొందించేవారు, భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి సీనియర్ అధికారులు, మీడియా మరియు అంతర్జాతీయ విద్యార్థులు మొదలైన 400 మంది పాల్గొనేవారు.

మూడు రోజుల మార్ట్‌లో రాష్ట్ర ప్రభుత్వాల ప్రదర్శనలు, ః2ః సమావేశాలు, ప్యానెల్ చర్చలు, ఆహార ప్రదర్శనలు, సాంస్కృతిక సాయంత్రాలు, లైవ్ మ్యూజిక్, నార్త్ ఈస్ట్ బజార్ మరియు ముఖ్యమైన సైట్‌లకు సాంకేతిక సందర్శనలతో సహా అనేక రకాల కార్యకలాపాలు ఉంటాయని ఆఉ ఇంకా తెలియజేసారు. చరైడియో మొయిదమ్ (భారతదేశానికి సంబంధించిన సరికొత్త మరియు 43వ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం), కజిరంగా నేషనల్ పార్క్ (50 సంవత్సరాల జాతీయ ఉద్యానవనంగా జరుపుకుంటుంది), హతికులి టీ ఎస్టేట్ మరియు ఆర్కిడ్ మరియు బయోడైవర్సిటీ పార్క్, ఇది ఈశాన్య ప్రాంతంలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థులను మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభావశీలులను కూడా నిమగ్నం చేస్తుంది, వారికి ప్రాంతం యొక్క గొప్ప సంస్కృతికి సంబంధించిన మొదటి అంతర్దృష్టులను అందిస్తుంది.

పర్యాటక మంత్రిత్వ శాఖ యొక్క ట్రావెల్ ఫర్ లైఫ్ చొరవకు అనుగుణంగా, సుస్థిరతకు బలమైన నిబద్ధతను కజిరంగాలోని ఎఐఓ ఉదాహరణగా చూపుతుందని హైలైట్ చేస్తూ, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం, ఇంధన-సమర్థవంతమైన పద్ధతులను ఉపయోగించడం మరియు వాటిపై దృష్టి సారించి ఈవెంట్ నిర్వహించబడుతుందని ఆఉ పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల తొలగింపు. మార్ట్ సమయంలో రవాణా ప్రత్యేక షటిల్ సేవల ద్వారా సులభతరం చేయబడుతుంది, పర్యాటకాన్ని ప్రకృతితో సమన్వయం చేయడానికి మరియు శాశ్వతమైన, సానుకూల వారసత్వానికి భరోసా ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది.

హిందీ మహావిద్యాలయం అనుమతులను ఉస్మానియా యూనివర్శిటీ రద్దు

హైదరాబాద్ నవంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్): హిందీ మహావిద్యాలయం అనుమతులను ఉస్మానియా యూనివర్శిటీ రద్దుచేసింది. విద్యార్థుల మార్కుల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఉస్మానియా యూనివర్శిటీ విచారణ కమిటీ తేల్చడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఓ ప్రయివేట్ కళాశాలలో ఉస్మానియా యూనివర్శిటీ అధికారుల సంతకాలు ఫోర్జరీ జరిగినట్లు విచారణ కమిటీ ఇటీవల నిర్ధారించింది. ఈ మేరకు హిందీ మహా విద్యాలయం స్వయం ప్రతిపత్తిని రద్దు చేయాలని యూజిసికి సిఫారసు చేసింది. కాగా ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కోర్సు పూర్తి చేసేందుకు ఉస్మానియా యూనివర్శిటీ అవకాశం కల్పించింది.

పోకల కిరణ్ మాదిగ అమరణ నిరాహార దీక్షకు ఐపిసి అధ్యక్షుడు కె.బి.శ్రీధర్ సంఘీభావం

హైదరాబాద్ నవంబర్ 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ ఎస్సీ వర్గీకరణ కై ఆర్టికల్ 341 ని సవరిస్తూ పార్లమెంట్లో బిల్లు ఆమోదం చేయాలని డిమాండ్ చేస్తూ, భర్మత్ పుర సామాజిక భవన్ మహా కూటమి రాష్ట్ర కార్యాలయంలో దండోరా ధర్మపోరాట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు, ఆయన చేపట్టిన ఆమరణ దీక్షకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు కె.బి.శ్రీధర్ సంఘీభావం తెలిపారు.

మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టుగా తీర్పును గౌరవిస్తూ నేడు రాష్ట్రంలో ఆర్డినెన్స్ జారీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు అమలుపరిచే వరకు, ఈ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని ఈ సందర్భంగా శ్రీదర్ తెలిపారు.

ఓటరు నమోదుకు గడువు పెంపు..

– నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం..
– ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
– ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..

కరీంనగర్, నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి) ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోని ఓటు నమోదు చేసుకొనిమరియు , వివిధ కారణాలతో తిరస్కరణ కు గురైన పట్టభద్రులకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని..ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. కరీంనగర్ పట్టణంలో లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. అనంతరం అయ్యప్ప దీక్ష పరులకు అన్నదానం (బీక్ష కార్యక్రమం)లో పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి పట్టభద్రుడు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ×మిస్డ్ కాల్ క్యాంపియన్× అవకాశాన్ని ఉపయోగించుకొని ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదుకుఒక కలర్ ఫోటో తో పాటు , ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు..గడువు పొడిగించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ధన్యవాదములు తెలుపారు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనం తో పాటు,, మహిళలకు, పురుషులకు వేర్వేరు రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టో లో పెట్టు కున్నట్లు వెల్లడించారు.ఓటు నమోదు చేసుకొని వారి కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందని× . ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. .తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి .. క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది..తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నామని స్పష్టం చేసారు... గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంట్ చేతికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరకపోయారని వారి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని నరేందర్ రెడ్డి ప్రకటించారు. డిగ్రీ, పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు. బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని వెల్లడించారు.. నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని... నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు..నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణా లో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చొర వ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలోనియామక నా మైన ఉద్యోగులు కోరుకుంటున్న ఒప్స్ పథకానికి కార్యాచరణ రూపొందించేలా కృషి చేస్తానని తెలిపారు..విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే ధృడసంకల్పంతో ఎ మ్మె ల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

పురాతన ఈద్గాను పరిశీలించిన వక్ఫ్ బోర్డు స్పెషల్ టీం అధికారులు..ఎంఐఎం నాయకులు

–ఈద్గాకు చేయాల్సిన మరమ్మత్తులను వక్ఫ్ బోర్డు అధికారులకు నివేదించిన ఎంఐఎం నేతలు

కరీంనగర్, నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి) నగరంలోని కళాభారతి పక్కనగల, వన్ టౌన్ ఎదురుగా ఉన్న పురాతన ఈద్గాను హైదరాబాద్ నుంచి వచ్చిన వక్ఫ్ బోర్డ్ టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం సభ్యులు, ఎంఐఎం నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఇమయం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జరిగిన అంశాన్ని ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ తో..గులాం అహ్మద్ ఫోన్లో మాట్లాడి జరిగిన అంశాన్ని ఆయన దృష్టికి సైతం తీసుకువెళ్లారు. గురువారం రాత్రి మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో ఈద్గాను ఆనుకొని తవ్విన కందకాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి.. వక్ఫ్ బోర్డ్ అధికారులు పరిశీలించారు. మున్సిపల్ అధికారులు తవ్విన కందకంతో ఈద్గాకు నష్టం వాటిలిందని, పునాది రాళ్లు బయటపడ్డాయని, రెండు మూడు చోట్ల పెద్ద పగుళ్లు వచ్చాయని అంచనా వేశారు. ఈద్గాకు చేయాల్సిన మరమ్మతులను ఎంఐఎం నాయకులు బోర్డు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంఐఎం నాయకుల విజ్ఞప్తి మేరకు, ఈద్గాకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు చేయాల్సిన మరమ్మత్తులపై నివేదికను బోర్డు చైర్మన్ కు సీఈఓ కు అధికారులు నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, వక్ఫ్ బోర్డు టాస్క్ ఫోర్స్ అధికారులు ఇబ్రహీం, అసిఫ్ అలీ ఖాన్, జమిరోద్దీన్, జిల్లా సిబ్బంది ఫహాద్ అర్షద్, షాకిర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 10 మందికి శిక్ష

–మద్యం మత్తులో వాహనాలు నడపకండి –వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన 10 మందికి జ్యూడిషల్ 1బబి క్లాస్ మేజిస్ట్రేట్ వేములవాడ కోర్ట్ శిక్ష విధించింది.కాగా 10 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష తో పాటు వెయ్యి రూపాయలు జరిమానా, మిగతా ఏడుగురికి ఒక్కొక్కరికి 1500/– రూపాయలు జరిమానా విధించటం జరిగింది.ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ మారుతీ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదు అని అది మీకు మరియు ఎదుటి వారికి ప్రమాదం అని, మీకు ప్రమాదం జరిగితే అది మీ కుటుంబం కి తీరని లోటు అని జరిమానా లు తాత్కాలికం అని మీలో మంచి ప్రవర్తన కోసమే అని, మార్పు మీలోనే జరగాలి అని కోరారు.

టీటీడీ పథకాలకు రూ.2.02 కోట్లు విరాళం

తిరుపతి, నవంబర్ 23: కలియుగ ప్రత్యక్షదైవం కొలువుదీరిన తిరుమల వేంకటేశ్వరుడికి చెన్నైకు చెందిన భక్తుడు భారీ విరాళం అందించాడు. వర్ధమాన్ జైన్ అనే భక్తుడు శనివారం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1.01 కోట్లు, ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1.01 కోట్లు విరాళంగా అందించి స్వామివారి పట్ల ఉన్న భక్తిని చాటుకున్నారు. ఆ మేరకు దాత డీడీలను శ్రీవారి ఆలయంలో వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీశ తీర్థ స్వామిజీ సమక్షంలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు.

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకు నేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 16 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు (వివరించారు.

నిన్న స్వామవారిని 63,731 మంది భక్తులు దర్శించుకోగా 22,890 మంది తలనీలాలు సమర్పిం చుకున్నా రు. భక్తులు సమర్పించుకున్న మొక్కుల ద్వారా హుండీకి రూ. 3.94 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

కొనసాగుతున్న సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియ

– సొసైటీ డైరెక్టర్ల చేతుల మీదుగా సభ్యత్వాల పంపిణీ
– దరఖాస్తుల పరిశీలన, స్క్రూటినీ ప్రక్రియ వేగవంతం

ఖమ్మం నవంబర్ 23: (నేటినిజం ప్రతినిధి): స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటికే పరిశీలన పూర్తయిన దరఖాస్తుల స్క్రూట్ ని నిర్వహించి అర్హులైన సీనియర్లకు సభ్యత్వాలు పంపిణీ చేయడం జరిగింది. అందుబాటులో ఉన్న డైరెక్టర్ల చేతుల మీదుగా అర్హులైన జర్నలిస్టులు స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ సభ్యత్వం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, డైరెక్టర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, సాంబశివరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మరి కొంతమంది జర్నలిస్టుల దరఖాస్తుల స్క్రూటీని పూర్తి అయ్యిందని రాబోయే రెండు, మూడు రోజుల్లో మిగిలిన సభ్యత్వాలు కూడా పంపిణీ చేస్తామని సొసైటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తెలియపరిచారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.